ప్రజాశక్తి
బుధవారం 5 మార్చి 2025 8+8 పేజీలు

ప్రకాశం బాపట్ల

నేడు పలు కార్యక్రమాలలో దామచర్ల సత్య

ప్రజాశక్తి-టంగుటూరు

రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదిన సందర్భంగా బుదవారం పలు కార్యక్రమాలలో పాల్గొం టారని దామచర్ల కార్యాలయం సిబ్బంది తెలిపారు. బుదవారం ఉదయం 9 గంటలకు వల్లూరమ్మ తల్లి దేవస్థానంలో పూజ కార్యక్రమం, తూర్పునాయుడు పాలెంలోని ఎన్టీఆర్, దామచర్ల ఆంజనే యుల విగ్రహాలకు దామచర్ల సత్య పూలమాల వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అలాగే ఉదయం 10:30 ని.లకు టంగుటూరులోని అంగాలంబ తల్లి దేవస్థానంలో పూజ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఉదయం 11 గంటలకు ఒంగోలులోని దామచర్ల వారి కంపెనీ వద్ద పార్టీ కార్యాలయాన్ని నూతనంగా ప్రారంభించ నున్నారని తెలిపారు. అనంతరం కార్యాల యంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని మర్రిచెట్లపాలెం, ఉప్పలపాడు విద్యుత్ స్టేషన్ల పరిధిలో కొత్త లైన్ల ఏర్పాటు జరుగుతున్నందున బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు నిలిపి వేస్తున్నట్లు విద్యుత్తు డిఈ మోహన్ రావు తెలిపారు. దీనివల్ల మర్రి చెట్లపాలెం, బూదవాడ, ఆర్ఎల్ పురం, చీమకుర్తి ప్రాంతాలలోని పరిశ్రమలకు, బండ్లమూడి, నాయుడుపాలెం, మంచికల పాడు, తొర్రగుడిపాడు, ఎర్ర గుడిపాడు, పాటిమీద పాలెం గ్రామాల పరిధిలో కూడా విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు తెలిపా రు. వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని మాలపాడు సచివాల యంలో మంగళవారం అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన అంత ర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవం లో భాగంగా పౌష్టిక ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ చిన్న వయసు నుంచి మిల్లెట్స్, న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవడం వలన ఎంతో దృఢంగా మరియు శక్తివంతంగా ఉంటారన్నారు. చిన్న వయసు నుండి వారికి అలవాటు చేయాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం బాల్య వివాహాలు, చిన్న పిల్లల మిద జరిగే లైంగిక దాడులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం, ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు సమతులాహారం తీసుకుంటే తల్లి ఆరోగ్యానికి బిడ్డ ఎదుగుదలకు మేలు జరుగుతుందన్నారు. ఈ సమయంలో గర్భిణీలకు తగినంత మొత్తంలో ప్రోటీన్, న్యూట్రిషన్ ఆహారం చాలా ముఖ్యం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, ఎమ్మెస్ కే లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న బస్సు.. వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని నాగిరెడ్డిపాలెం చెరువుకు సమీపంలో మంగళవారం ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొంది. సిరిగిరి పెద్ద నరసింహ పొలం నుంచి తన ఇంటికి వెళుతుండగా ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. పెద్ద నరసింహకు స్వల్ప గాయాల య్యాయి. స్థానికులు 108కి సమాచారం ఇవ్వటం తో క్షతగాత్రుడిని వైద్యశాలకు తరలించారు.

సర్టిఫికెట్లు పోయినవి

పెద్దారవీడు మండలం రామాయపాలెం గ్రామానికి చెందిన బొచ్చు పాలంకారెడ్డి కుమారుడు బొచ్చు పెద్ద సత్యనారాయణరెడ్డికి చెందిన 10వ తరగతి (ఎస్.ఎస్.సి) సర్టిఫికెట్లు రామాయపాలెం నుండి పెద్దారవీడు మోటార్ సైకిల్‌పై వస్తుండగా మార్గ మధ్యలో నాలుగు రోజుల క్రితం పోయినవి. రోల్ నెం: 1816136280. వెదికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరు.

బొచ్చు పెద్ద సత్యనారాయణరెడ్డి
రామాయపాలెం
సెల్: 9052699437.

U/OR 21, RULE 54 (A) CPC
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP 77/2024 in 0.S 13/2023

Between :-
కొల్లా నరేంద్ర కుమార్ ...DHR
V/s
మువ్వల సుబ్రమణ్యం ...JDR

To,
మువ్వల సుబ్రమణ్యం S/o ఆంజనేయులు,
Do No: 12-31
R/O. పర్చూరు (Pachur DMC).

పై నెంబరు అమలు దావాలోని JDR అయిన మీకు CPC U/OR 21, RULE 54 (A) నోటీసులు మీకు ఎన్నిసార్లు పంపిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు అమలు దావా మీహాజరు నిమిత్తం ది: 20/03/2025 న వాయిదా ఆయి ఉన్నది, కావున పైన ఉదహరించిన మీరు పై కోర్టునందు ది: 20/03/2025న ఉదయం గం.10-30 ని॥లకు హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని యెడల మీపరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.
వాయిదా :- 20/03/2025

ఇట్లు
M. రామనాథ బాబు
DHR తరుపు న్యాయవాది
పర్చూరు
Mobile No: 9948340377

లీగల్ ప్రకటన
మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA No: 507/23, EP No: 2/2019 in OS No: 302/2015

పల్లా ఓబయ్య ...పిటీషనర్/డి. హెచ్. ఆర్.
మరియు
పొదిలి రామారావు మరియు ఇతరులు
...రెస్పాండెంట్ / జె.డి.ఆర్.

To.
R3: పోతూరి రజని, భర్త శ్రీకాంత్, ఎరుకల కాలనీ, హైస్కూల్ బజార్, మార్టూరు గ్రామం & మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు గల దావాలో ప్రతివాదికి వారసురాలిగా మిమ్మల్ని పెట్టడం జరిగింది. పై పిటిషన్ దాఖలు చేసి మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు వాయిదా తేది: 10/3/2025 ఉదయం 10:30 గంటలకు కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పిటీషన్‌ను పరోక్షంగా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
Gottipati Srinivasa Rao,
M.A.L.L.B.,
Advocate,
Opp: Govt Jr.College, Bungalow Road,
Addanki, Ongole, Prakasam Dt.,
Cell: 98482 12516, 93466 61465.

CHANGE OF SURNAME

I, **MANGALAPARUPU KUTUMBARAO** (Old name), S/o **MANGALAPURAPU CHENCHU BASAVAIAH** resident of H.No.33-056-1302, Srinivasa Colony, Near Saibaba Temple, Kurnool Road, Ongole, Prakasam District - 523002 , Andhra Pradesh, India. I have changed my Surname as **MANGALAPURAPU KUTUMBARAO** (New Name) S/o **MANGALAPURAPU CHENCHU BASAVAIAH**, Hereafter my name is known as **MANGALAPURAPU KUTUMBARAO** (New Name) S/o **MANGALAPURAPU CHENCHU BASAVAIAH**

CHANGE OF SURNAME

I, **MANGALAPARUPU RADHA** (Old name), W/o **MANGALAPURAPU KUTUMBARAO** resident of H.No.33-056-1302, Srinivasa Colony, Near Saibaba Temple, Kurnool Road, Ongole, Prakasam District - 523002 , Andhra Pradesh, India. I have changed my Surname as **MANGALAPURAPU RADHA (New Name)** W/o **MANGALAPURAPU KUTUMBARAO** Hereafter my name is known as **MANGALAPURAPU RADHA (New Name)** W/o **MANGALAPURAPU KUTUMBARAO**

CHANGE OF SURNAME

I, **MANGALAPARUPU NAGA NAVEEN KUMAR** (Old name), S/o **MANGALAPURAPU KUTUMBARAO** resident of H.No.33-056-1302, Srinivasa Colony, Near Saibaba Temple, Kurnool Road, Ongole, Prakasam District - 523002 , Andhra Pradesh, India. I have changed my Surname as **MANGALAPURAPU NAGA NAVEEN KUMAR** (New Name) S/o **MANGALAPURAPU KUTUMBARAO**, Hereafter my name is known as **MANGALAPURAPU NAGA NAVEEN KUMAR** (New Name) S/o **MANGALAPURAPU KUTUMBARAO**

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా పర్చూరు మండలం, కొమర్నేనివారిపాలెం గ్రామం, డోర్ నెం. 9-206 కాపురస్తుడు మన్నవ యెహాను గారి కుమారుడు మన్నవ చంద్రయ్య గారి సంజాయిషీ పొంది తెలియజేయునదేమనగా... పర్చూరు సబ్ రిజిస్టారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 589/2021, గా రిజిస్టరు కాబడిన లింకు దస్తావేజు ద్వారా కొమర్నేని వారిపాలెం గ్రామపంచాయితీ లోని విక్రయ దస్తావేజు ఆస్థికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ దస్తావేజును ది.06-02-2025వ ఫోటో స్టాట్ తీయించుకొను నిమిత్తం పర్చూరు జిరాక్స్ షాపువద్ద నుండి ఇంటికి వచ్చుచుండగా లింక్ దస్తావేజు నెం. 73/2019. ఈ డాక్యుమెంట్స్ పొగొట్టు కొనియున్నాడు. కావున లింక్ దస్తావేజు నెం. 73/2019. ఈ డాక్యుమెంట్స్ ఎవరి దొరికినచో లేదా తెలిసినయెడల నా క్లయింటు చిరునామాకు గానీ, అద్వకేటు గారికి గానీ తెలియజేయగలరు.

రుద్రపాటి రత్నపాల్,
అద్వకేట్, నోటరీ,
లంకావారివీధి, కొత్తపేట, తెనాలి.
సెల్ : 9346368595

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL (SENIOR DIVISON), TENALI
I.P. 31/2024

Between :
Yanamadala Ramesh. ..... Petitioner
and
Chinta Mogadaraiah & others
..... Respondents

To,
R4 : Adusumalli Baburao, Business, D.No. 4-24/1, Backside of Rajesh Theator, Repalle Town, Bapatla District.
R5 : Meka Prasad S/o Chinnabbai, D.no. 1-9/1, R/o S.M.K. Seefoods, Vuyyuru Vari palem Road, Repalle, Bapatla District.

పై నెంబరు ఐ.పి.లో మీకు కోర్టుద్వారా, పోస్టల్ ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక ఎవాయిడ్ చేసిన కారణంగా పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై వాయిదా ది. 17-3-2025 కు వాయిదా వేసినారు. సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో మీరుగానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించబడును.
వాయిదాతేది : 17-3-2025
తెనాలి.

Shaik Firoj Basha,
Peta Prathyusha,
Advocates, Tenali.
Cell : 92930 52501.

NOTICE
UNDER ORDER 21 RULE 22 CPC
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సినిల్ జడ్జి వారి కోర్టులో
EP No. 67/2024 in OS 162/2022

Between:-
కొల్లా భాస్కరరావు ...DHR
మరియు
మువ్వల సుబ్రమణ్యం ...JDR

To,
మువ్వల సుబ్రమణ్యం, S/o లేటు ఆంజనేయులు, డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల EP ని మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.12-03-2025న ఉదయం 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున పిటీషన్ విచారించి తీర్మానించబడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది :- 12-03-2025
పర్చూరు
04-03-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీ రమణి
న్యాయవాదులు, పర్చూరు.

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 195/2022

గ్రంధె వెంకట సుబ్బారావు ... వాది
వర్సెస్
దుగ్గెంపూడి వెంకటరెడ్డి అలియాస్ కాశయ్య
వెంకటరెడ్డి (చనిపోయినందున వారసులు)
1) దుగ్గెంపూడి సరస్వతమ్మ మరియు నలుగురు
... ప్రతివాదులు

టు,
డి-4, ఏరువ మల్లమ్మ, తండ్రి: వెంకటరెడ్డి,
భర్త: ఏరువ కాశిరెడ్డి, వయసు: 40 సం॥, హిదూ,
కందివారిపల్లి గ్రామం-523371,
మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు వాది, దావా ప్లయింట్ పరిహారం రాబట్టుకొను నిమిత్తం మీపై దాఖలు చేసినందున, ఈ దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు 20-03-2025వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అద్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా: 20-03-2025
టి.శివప్రసాద్,
అద్వకేట్, మార్కాపురం.

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, రావివారిపాలెం గ్రామం, అంబేద్కర్ నగర్ నివాసి అయిన స్వర్ణ శ్రీరాములు గారి కుమారుడు యెహోను గారు మాకు ఇచ్చిన సంజాయిషి మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ ఈ దిగువ షెడ్యూల్డ్ ద్వారా ఆస్తిని సింగరాయకొండ సబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెం.6 ఆఫ్ 1990 ద్వారా కొనుగోలు చేసి సర్వసంపూర్ణ హక్కులతో అనుభవిస్తున్నారు. సదరు దస్తావేజును మరియు దాని యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజు అయిన కందుకూరు సబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం.1606 ఆఫ్ 1981 లను పోగొట్టుకున్నారనీ, ఎంత వెతికిననూ దొరకలేదనీ, సదరు విషయమై నా క్లయింట్ టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చియున్నారనీ, సదరు పోలీస్ వారు పోయిన దస్తావేజు నెం.6 ఆఫ్ 1990 దొరకలేదని సర్టిఫికెట్ ఇచ్చియున్నారు. కానీ సదరు లింక్ దస్తావేజు అయిన 1606 ఆఫ్ 1981 కూడా పోయినదనీ, సదరు దస్తావేజు కూడా దొరకలేదనీ నా క్లయింట్ చెప్పియున్నారు. ఈ క్రింది షెడ్యూల్డ్ ద్వారా ఆస్తిపై ఎవరికైననూ, ఏవిధమైన హక్కులు గానీ, అభ్యంతరములు గానీ యున్న యెడల లేదా సదరు పోయిన దస్తావేజు దొరికన యెడల, లిఖిత పూర్వకముగా తగిన దస్తావేజులతో ఈ నోటీసు ప్రచురించబడిన (15) పదిహేను దినముల లోపు ఈ క్రింది సంతకం దారుని సంప్రదించ గలరు. లేని యెడల ఎవరికీ ఏ విధమైన అభ్యంతరములు గానీ, హక్కులు గానీ లేవనీ సదరు పోయిన దస్తావేజు దొరకలేదని భావించి మా క్లయింట్ ఈ క్రింది షెడ్యూల్డ్ దాఖలా ఆస్తిపై ఋణము పొందుటకు కెనరా బ్యాంక్ వారిని సంప్రదించియున్నారు మరియు ఋణము పొందగలరు. గడువు తరువాత వచ్చు అభ్యంతరములు నా క్లయింట్‌ను గానీ, ఋణదాతను గానీ, తదుపరి జరుగు లావాదేవీలను గానీ బద్ధపరచజాలవని యావన్మందికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూల్ : ప్రకాశం జిల్లా, సింగరరాయకొండ సబ్‌రిజిస్ట్రార్ తాలూకా, జరుగుమల్లి మండలలంలో చేరిన కె.బిట్రిగుంట గ్రామ తాలూకా, సర్వే నెం.668 రు. దాఖలా య.3-90 సెంట్లు విస్తీర్ణం గల భూమికి హద్దులు **తూర్పు** : పొలిమేర డొంక, **దక్షిణం** : దుగ్గినేని వెంకటేశ్వర్లు తాలూకు భూమి, **పడమర:** ఇత్తడి రామయ్య భార్య వెంకటసుబ్బమ్మ గారి భూమి, **ఉత్తరం** : దుగ్గినేని పెదకోటయ్య గారి భూమి. ఈ హద్దులలోని య. 3-90 సెంట్లు.

ఇట్లు... **చల్లా వెంకటప్పారెడ్డి,** న్యాయవాది,
డోర్ నెం.46-139-63, 2వ లైన్, క్రిష్ణా నగర్, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర,
సమతా నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా. సెల్ : 9848044909

లీగల్ ప్రకటన
మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA No: 508/23, EP No: 3/2019 in OS No: 303/2015

పల్లా వీరాంజనేయులు ...పిటీషనర్/డి. హెచ్. ఆర్.
మరియు
పొదిలి రామారావు మరియు ఇతరులు
...రెస్పాండెంట్ / జె.డి.ఆర్.

To.
R3: పోతూరి రజని, భర్త శ్రీకాంత్, ఎరుకల కాలనీ, హైస్కూల్ బజార్, మార్టూరు గ్రామం & మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు గల దావాలో ప్రతివాదికి వారసురాలిగా మిమ్మల్ని పెట్టడం జరిగింది. పై పిటిషన్ దాఖలు చేసి మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు వాయిదా తేది: 10/3/2025 ఉదయం 10:30 గంటలకు కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పిటీషన్‌ను పరోక్షంగా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
Gottipati Srinivasa Rao,
M.A.L.L.B.,
Advocate,
Opp: Govt Jr.College, Bungalow Road,
Addanki, Ongole, Prakasam Dt.,
Cell: 98482 12516, 93466 61465.

మహారాజశ్రీ అద్దంకి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No:11/2020
O.S. No: 57/2019

Between:
జంపు ఆదిశేషు ... డిహెచ్‌ఆర్ / వాది
మరియు
నాగబోయిన నాగభూషణం ... జెడిఆర్ / ప్రతివాది

To
నాగ బోయిన నాగభూషణం
తండ్రి సుబ్బారావు మేదరమెట్ల (గ్రామము)
కొరశపాడు (మండలం), బాపట్ల (జిల్లా)

పై నెంబరు ఈపి 11/2020 జెడిఆర్/ప్రతివాదులైన మీపై డి హెచ్ ఆర్ ఈపీ ని దాఖలు చేసి ఉన్నారు. సదరు ఈపీలో మీకు ఎన్నిసార్లు 21 రూల్ 54 నోటీసులు పంపినను తీసుకొనక కాల యాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పేపరు ప్రకటన జారీ చేసి ఉన్నారు. కనుక ది 26-03-2025న ఉదయం 10-30 గంటలకు పై చెప్పిన కోర్టువారిఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనియెడల ఈపి ని మీ పరోక్షమునందు తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా తేదీ : 26-03-2025
అద్దంకి
బి.రామకోటయ్య, బిఏ,బిఎల్
అడ్వకేట్
రామనగర్, అద్దంకి
సెల్: 9985049244

జనరల్ నోటీసు
మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో
IA.No. 1082/2024
AS. No. /2024

కల్లూరి శ్రీనివాసులు ...పిటిషనర్
వర్సెస్
ఇలవల మురళీధర్ మరియు ఇతరులు
...రెస్పాడెంట్స్

To.
(3వ రెస్పాండెంట్)
ముర్తిశెట్టి వేంకటేశ్వర రావు,
S/O. రాఘవయ్య, R/0. సమత నగర్,
వేంకటేశ్వర స్వామి గుడి దగ్గర,
ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నంబరు IA లో మీకు నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత వాయిదా తేది. 24-03-2025 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా అద్వకేటు ద్వారా గాని హాజరై నీ యొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన దావా మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఒంగోలు
తేది 03-03-2025.

ఇట్లు
పంగులూరి గోవిందయ్య,
అద్వకేట్, ఒంగోలు.

ప్రజాశక్తి
బుధవారం 5 మార్చి 2025

ప్రకాశం

బాపట్ల

అదే వెనుకబాటు.!

- అభివృద్ధి లక్ష్యంతో 1970లో కొత్త జిల్లా
- అప్పటినుంచీ ఇప్పటివరకూ అదే తీరు
- ఆర్థిక సర్వేలోనూ పేద జిల్లాగా పదో స్థానం

యర్రగొండపాలెం నుంచి వలస పోతున్న పేదలు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నెల్లూరు, కర్నూలు, గుంటూరు జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలను వేరుచేసి ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేశారు. 1970లో జిల్లా ఏర్పాటైంది. వెనుకబడిన ప్రాంతాలతో జిల్లా ఏర్పాటు చేస్తే అభివృద్ధి చేయడానికి వీలుంటుందని ఆనాడు భావించారు. 55 ఏళ్ల గడిచినా జిల్లా అభివృద్ధిలో ఏ మార్పూ లేదు. అప్పటినుంచి ఇప్పటి వరకూ అదే తీరున ఉంది. ఏ మాత్రం మెరుగుదల లేదు. ఇప్పటికీ వేసవి వస్తే తాగడానికి నీళ్ల దొరక్క బిందెలు తీసుకొని రోడ్లెక్కాల్సిన పరిస్థితి. ఇంటింటికీ తాగునీరు అందించాలనే లక్ష్యం కూడా సగం కూడా నెరవేరలేదు. సాగులో ఉన్న ప్రతి ఎకరాకూ నీటిని అందించే లక్ష్యం కూడా నెరవేరలేదు. ఎన్ని పథకాలు వచ్చినా ఎన్నికల కోసం తప్ప జిల్లా అభివృద్ధికి దారి చూపలేదు. తాజాగా అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన సామాజిక, ▶ 6లో

దళిత రైతుపై పెత్తందారుల దాడి

5లో ▲

ఒంగోలులో ఫ్లెక్సీలు తొలగిస్తున్న దృశ్యం

దామచర్ల సత్య ఫ్లెక్సీలు తొలగింపు

7లో ▲

మాట్లాడుతున్న డాక్టర్ విజయమ్మ

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-అద్దంకి

సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య శాఖ అధికారి ఎస్.విజయమ్మ తెలిపారు. అద్దంకి పట్టణంలోని గాజులపాలెం, కాకాని పాలెం యుపిహెచ్ సిలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిడి అండ్ ఎన్‌సిడి 3.0 సర్వేను పర్యవేక్షించారు. ఆశాడి సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు సూచనలు సలహాలు చేశారు. పట్టణ పరిధిలో మూడు ప్రభుత్వ హాస్పిటల్స్‌ను సందర్శించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని హాస్పిటల్ యాజమాన్యానికి తెలియజేశారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఎంఒ మరియమ్మ గాజులపాలెం వైద్యులు డాక్టర్ గొట్టిపాటి జయసింహ,డాక్టర్ హేమ మాధురి, ఎంపిహెచ్ఇఒ ఎ.నాగేశ్వరరావు, హెల్త్ సూపర్ వైజర్ వెంకాయమ్మ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి- కొల్లూరు

మండల పరిధిలోని అనంతవరం గ్రామంలోఉపాధి హామీ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పై అనేక పోరాటాలు ఆందోళనల ఫలితంగా ఉపాధి హామీ చట్టాన్ని సాధించుకున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పొమ్మనలేక పొగ పెట్టినట్లు పథకానికి ప్రతి సంవత్సరం నిధుల్లో కోత పెడుతున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని నీరు కార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉన్నం పోతురాజు, గోళ్ళ రాంబాబు, మేడికొండ శ్రీను , టిడిపి గ్రామ అధ్యక్షులు నాగళ్ళ కష్టారావు, బాపట్ల తెలుగు యువత అధికార ప్రతినిధి కొల్లూరు నాగ శ్రీధర్ ,ప్రసాద్, ఎఫ్ఎ గోళ్ళ పవన్, కూలీలు తదితరులు పాల్గొన్నారు



పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిన్నఅయ్యప్పరెడ్డికి బంగారు పతకం

ప్రజాశక్తి - కర్లపాలెం

షూటింగ్ బాల్ సౌత్ జోన్ నేషనల్ పోటీలలో చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పిట్టు చిన్నఅయ్యప్ప రెడ్డి బంగారు పతకం సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట వెంకట రాజు తెలిపారు. పాఠశాలలో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా ఎన్‌జి కాలేజీలో నిర్వహించిన 4వ సౌత్ జోన్ నేషనల్ షూటింగ్ బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున జూనియర్స్ విభాగంలో చిన్న అయ్యప్ప రెడ్డి పాల్గొని బంగారు పతాకం సాధించినట్లు తెలిపారు. 8వ తరగతి విద్యార్థిని అండర్-14 విభాగంలో విజయవాడలో నిర్వహించిన ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొని తతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. అనంతరం క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమములో వ్యాయమ ఉపాధ్యాయుడు గోపి ,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల మున్సిపల్ హై స్కూల్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికలు బాలుర కబడ్డీ జట్ల ఎంపిక మంగళవారం నిర్వహించినట్లు గుంటూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి మంతెన సుబ్బరాజు తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ సబ్ జూనియర్ బాలురు, బాలికల జట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన జట్లు ఈనెల 14,15,16 తేదీల్లో కడప జిల్లాలో నిర్వహించే అంతర జిల్లాల కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. బాలికల జట్టుకు బాపట్ల మండలం నరసాయపాలెం గురుకుల పాఠశాల విద్యార్థులు జె.ప్రవల్లిక, సారిక, కీర్తి, హాసిని, సలోమి, ఆసిఫా, అమూల్య, శ్రావ్య. కర్లపాలెం మండలం పేరలి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని కీర్తన. నిజాంపట్నం హై స్కూలు విద్యార్థులు ఎస్‌అంజలి,భార్గవి, పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెం హై స్కూల్ విద్యార్థులు మౌనిక, దుర్గ, యామిని ఎంపికైనట్లు

కబడ్డీ జట్లకు ఎంపికైన బాలురు, బాలికలు

తెలిపారు. బాలుర జట్టుకు బాపట్ల మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు ఎస్. హేమంత్, జ. మహిమ రాజు, ఎస్‌కె.జుబెల్, కె.మణికంఠ రెడ్డి, శ్రీనివాసులు, ప్రభు, ప్రశాంత్ . కర్లపాలెం జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు సాయి హర్షవర్ధన్ రెడ్డి, నాగభూషణ్, తేజ, చిన్న అయ్యప్ప. పేరలి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు సుబ్బారావు, పోలి రెడ్డి, ద్రాక్షపల్లి హైస్కూల్ విద్యార్థులు ప్రేమచంద్ మణి ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు కత్తి శ్రీనివాసరావు, ఎన్.కుటుంబరావు, పి. శైలజ, కోచ్, లక్ష్మీ తిరుపతమ్మ పిఇటి ఎం.సాయికుమార్ పాల్గొన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - రేపల్లె

ఆశావర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 6న నిర్వహిస్తున్న చలో విజయవాడను జయప్రదం చేయాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ పిలుపునిచ్చారు. ఆషాడే సందర్భంగా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, ఈనెల 6న చలో విజయవాడలో పాల్గొంటున్నట్లు తెలుపుతూ రేపల్లె పట్టణ క్లస్టర్ ఆఫీసర్, మండలం పరిధిలోని మొళ్లగుంట, విశ్వేశ్వరం పిహెచ్‌సిలో మెడికల్ ఆఫీసర్లకు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల్లో ఆశావర్కర్ల గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ 30 సంవత్సరాల సర్వీసు ఉంటే గ్రాట్యూటీ చెల్లిస్తామని చెప్పడం చూసే గ్రాట్యూటీ

వినతి పత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

ఇవ్వమని పరోక్షంగా చెప్పటమేనని తెలిపారు. ధరలు పెరుగుతున్న కనీసవేతనాలు చెల్లించటానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. పెరిగిన ధరలప్రకారం కనీస వేతనాలు చెల్లించాలన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశాలుగా మార్పు చేయాలన్నారు. ఎఎన్ఎం శిక్షణ పొందిన వారికి పర్మినెంట్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. దశలవారీగా ఆశావర్కర్స్‌కు ఎఎన్ఎం శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. ఆరోగ్య రంగానికి బడ్జెట్లో నిధులు పెంచాలన్నారు. ఆరోగ్య భద్రతా చట్టం చేయాలన్నారు. ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రతినిధి వర్గంతో చర్చల సందర్భంగా కుదుర్చుకున్న ఒప్పందం జీవోలు మరియు సర్క్యులర్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ మండలం అధ్యక్షురాలు సిహెచ్.జవీరలక్ష్మి, నాయకులు గ్లోరీ,బుజ్జి,మల్లేశ్వరి,కమలాదేవి ఎస్తేర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

సదస్సుకు తరలివెళ్లిన రైతులు

ప్రజాశక్తి-బాపట్ల

సేంద్రియ ఎరువులు, ఆధునిక పద్ధతుల ద్వారా జొన్నలు, సజ్జలు, రాగులు లాంటి చిరుధాన్యాల ఉత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ పి. ప్రసూన రాణి తెలిపారు. చిరుధాన్యాల పంటల ఉత్పత్తి, నాణ్యతపై హైదరాబాదులో జాతీయ చిరుధాన్యాల ఉత్పత్తి కేంద్రంలో మంగళ, బుధవారాల్లో నిర్వహించనున్న రైతు సదస్సుకు ఆసక్తి కలిగిన రైతులను ఎంపిక చేసి మంగళవారం హైదరాబాద్ పంపినట్లు ఆమె తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ చిరుధాన్యాల దిగుబడి సాధించేలా రైతులను చైతన్యవంతం చేయడానికి హైదరాబాదులోని జాతీయ చిరుధాన్యాల ఉత్పత్తి కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారన్నారు. నాణ్యమైన విత్తనాల

సదస్సుకు వెళ్తున్న రైతులు

ఎంపిక, అధికఉత్పత్తులకు తీసుకోవలసిన జాగ్రత్తలు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడంలోని ఆవశ్యకతను తెలియజేసేందుకు ఈ సదస్సు దోహద పడు తుందన్నారు. వ్యవసాయ కళాశాల తరపున ప్రొఫెసర్ లాల్ అహమ్మద్ ఆధ్వర్యంలో జి.వినయ్ కుమార్, ఎన్. కిరణ్ కుమార్ సదస్సులో పాల్గొంటారని ఆమె తెలిపారు.

బ్యాగులు పంపిణీ చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఉపాధ్యాయులకు స్వర్ణోత్సవ బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

మండల పరిధిలోని ఉపాధ్యాయులకు యుటిఎఫ్ స్వర్ణోత్సవ బ్యాగులను యుటిఎఫ్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. ఇటీవల కాకినాడలో యుటిఎఫ్ స్వర్ణోత్సవాల మహాసభలు నిర్వహించారు. అందులో భాగంగా 220 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందికి బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. రవిచంద్రబాబు, బత్తుల సుబ్బారావు మాట్లాడుతూ యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు ఉపాధ్యాయ రంగానికి ఒక గొప్ప దిశా నిర్దేశాన్ని చాటాయఅన్నారు. ఉపాధ్యాయులు గురుతర బాధ్యతతో బాధ్యతాయుతంగా పనిచేసి, విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మహాసభలు తెలిపాయన్నారుజ ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు ఎల్. లక్ష్మీ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కె. సోమశేఖర్, కోశాధికారి ఎస్ కె .ఫిరోజ్, జిల్లా కౌన్సిలర్లు ప్రసాద్, సాయి సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్, యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఆర్. శ్రీనివాసరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ వి. ఏడుకొండలు, సభ్యులు శ్రీగిరి శ్రీనివాసరావు, యుటిఎఫ్ మహిళా కన్వీనర్లు బి. పద్మజ, ఎం.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు భయపడకూడదు : ఎస్ఐ

ప్రజాశక్తి-వేటపాలెం

ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా 112 కి ఫోన్ చేస్తే పోలీస్ శాఖ వెంటనే రక్షణ కల్పిస్తుందని ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మహిళల సమస్యలపై మంగళవారం డిబేట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పాఠశాల పని ప్రదేశాలలో ఎవరైనా మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ చెరుకూరి రాంబాబు, ప్రధానోపాధ్యాయుడు ఎం.శేఖర్ రావు, స్టాఫ్ సెక్రటరీ

మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

బుద్ధి మోహనరావు, శంఖం లలితా పరమేశ్వరి ఉమ్మిటి వేణుగోపాలరావు, కర్ణ నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి -భట్టిప్రోలు

భట్టిప్రోలు బస్టాండ్ సెంటర్‌లో ప్రయాణికులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పబ్లిక్ మరుగుదొడ్లు నిర్మించారు. నిర్మాణం పూర్తి కావడంతో మరుగుదొడ్డు ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాయి. బిఎఫ్ఎ ఆధ్వర్యంలో సుమారు ఆరు లక్షల వ్యయంతో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ప్రయాణికులకు ఎంతో ఉపయోగపనున్నాయి. అనేక సంవత్సరాలుగా బస్టాండ్ సెంటర్లో రేపల్లె, తెనాలి, విజయవాడ,గుంటూరు,చీరాల ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు పబ్లిక్ టాయిలెట్లు లేక అనేక అవస్థలు పడుతున్నారు. బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండే మహిళా ప్రయాణికులు అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను పత్రికల ద్వారా అనేకమార్లు విన్నవించినప్పటికీ ఎవరూ స్పందించిన దాఖలాలు లేవు. దీంతో భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రయాణికుల ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని ఆరు లక్షల వ్యయంతో టాయిలెట్లను నిర్మించారు. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న వీటిని త్వరలో ప్రారంభించనున్నట్లు బిఎఫ్ఎ సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి శివరాం ప్రసాద్ తెలిపారు.

ప్రారంభానికి సిద్ధమైన పబ్లిక్ టాయిలెట్స్

దళిత రైతుపై పెత్తందారుల దాడి

ప్రజాశక్తి- భట్టిప్రోలు

భూ సమస్యల నేపథ్యంలో ఓ దళిత రైతుపై పెత్తందారులు దాడి చేశారు. ఈ ఘటన మండల పరిధిలోని పెసర్లంక గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన యన్నం సురేష్ అనే దళిత రైతు సోమవారం సాయంత్రం తన పొలంలో పనులు ముగించుకున్నాడు. అనంతరం మోటార్‌పై పట్ట కప్పేందుకు వెళ్లాడు. అదే సమయంలో అగ్రవర్ణాలకు చెందిన దేవ భక్తుని సాంబశివరావు ఆయన అనుచరులు కొంతమంది అక్కడి వచ్చారు. ఈ పొలంలోకి వస్తే చంపుతామని బెదిరించారు. మా పొలంలోకి నేను వచ్చాను మీకేంటి అని సురేష్ ప్రశ్నించాడు. దీంతో కులం పేరుతో దూషించారు. మా పొలాల పక్కన వ్యవసాయం చేసే అంతటివాడివా నువ్వు అంటూ నానా దుర్భాషలాడారు. అనంతరం దాడిచేసి గొంతు నులిమి హత్యాయత్నానికి పాల్పడ్డారు. తనను ఎందుకు నన్ను కొడుతున్నారని సురేష్ ప్రశ్నించగా తమపై పెట్టిన కేసులను వాపప్ తీసుకొని, తప్పుఅయిందని క్షమాపణ కోరితే పొలంలోకి రానిస్తామని, లేకుంటే రానియమని బెదిరించారు. పొలంలోని కాకర తోట, పందిరిని ధ్వంసం చేశారు. ఇప్పటికే అనేసార్లు తనపై, తన కుటుంబపై సాంబశివరావు, ఆయన అనుచరులు దాడి చేసినట్లు సురేష్ వాపోయాడు. ఈ ఘటనలపై పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని తెలిపారు. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉంది అని ఆందోళన వ్యక్తం చేశారు. బాధితుడు సురేష్‌ను కుటుంబ రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేర్పించారు. సురేష్‌ను వైద్యశాలలో హ్యూమన్ రైట్స్ నాయకులు, వివిధ దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు పరామర్శించారు. సురేష్‌కు న్యాయం జరగకపోతే పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

గాయపడిన యన్నం సురేష్

చర్చిలకు అనుమతులపై విచారణ హేయం

కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

క్రైస్తవ చర్చిల అనుమతులపై విచారణ ఉత్తర్వులు అత్యంత హేయమైన చర్య అని కుల వివక్షత వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా విమర్శించింది. క్రైస్తవ మనోభావాలను దెబ్బతీసే వివక్షత పూరితమైన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం నాడు ఒంగోలు లోని ఎల్బీజీ భవన్‌లో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి మాట్లాడుతూ గత ఫిబ్రవరి 10న ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ అభివృద్ధి కమిషనర్ 26 జిల్లాల పరిధిలోని గ్రామాలలో ఉన్న క్రైస్తవ చర్చిలు అన్నింటినీ పరిశీలించాలని ఆయా కలెక్టర్లను ఆదేశించారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్రంగా విచారణ జరిపి అనుమతులు లేని చర్చలపై తగు చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశాలను ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పాలకొల్లు పట్టణంలోని ఒక వార్డులోని చర్చిలో తలెత్తిన సమస్యను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల చర్చిలకుఆపాదించడం అత్యంత హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.రఘురాం, ఎం బి ఆనందబాబు, సి.చిరంజీవి, జి.నటరాజు, లింగమ్మ, క్రాంతి బాబు, క్రాంతి కుమార్ పలువురు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆంధ్రా మాల్యాద్రి

ఫాం-7 అక్రమ దరఖాస్తులపై విచారణకు సిట్

ప్రకాశం ఎస్పీ దామోదర్ ఆధ్వర్యంలో దర్యాప్తు

ఎమ్మెల్యే ఏలూరి కృషితో సిట్ ఏర్పాటు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గత వైసిపి ప్రభుత్వ హయాంలో పర్చూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, తటస్తుల ఓట్లు తొలగించేందుకు చేసిన అక్రమ ఫాం-7 దరఖాస్తుల వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బందం (సిట్) ఏర్పాటు చేసింది. ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ సీఎస్ కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందంలో గుంటూరు పశ్చిమ సబ్ డివిజన్ డిఎస్పి అరవింద్, మరో అధికారిని సభ్యుడుగా నియమించుకునే వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సిట్‌కు పోలీస్ స్టేషన్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందం సిఐడి డీజీపీ నియంత్రణలో పనిచేయనుంది. అలాగే సిట్‌కు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించాలని బాపట్ల జిల్లా ఎస్పీ ని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి సిట్ దర్యాప్తు పురోగతిని ఈసీకి తెలియజేస్తుంది. దర్యాప్తులో భాగంగా సిట్ ఎవరినైనా విచారించి, అరెస్టు చేయవచ్చునని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి (ఫైల్)

పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమంగా 24 వేలకు పైగా ఓట్లు తొలగించేందుకు అప్పటి వైసీపీ నేతలు, కార్యకర్తలు భారీగా ఫాం-7 దరఖాస్తులు చేయించారు. దీనిపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పెద్ద ఎత్తున పోరాటం చేశారు. ఎన్నికల కమిషనరును కలిసి సాక్షాదారాలతో సహా ఫిర్యాదు చేశారు. సాక్షాలతో సహా నిరూపించి పలువురు అధికారులను సస్పెండ్ అయ్యేలా చేశారు. ఒక దశలో హైకోర్టును ఆశ్రయించి గత ప్రభుత్వంపై పోరాటం సాగించారు. అక్రమాలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదని భీష్మించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత, డిజిపి లను స్వయంగా కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఫిర్యాదుతో స్పందించిన ప్రభుత్వం పర్చూరులో 24 వేల ఫాం-7 దరఖాస్తులు పెట్టడంపై సిట్ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పూర్తి విచారణాధికారాలను సిట్‌కు అప్పగించింది.

యుద్ధ ప్రాతిపదికన చెత్తను తొలగించాలి

జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పంట కాల్వలో వేసిన చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని పంచాయతీశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పిట్టలవానిపాలెం మండలం చందోలు వద్ద మేజర్ కాల్వను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. పంట కాల్వను పూడ్చేలా చెత్తను వేస్తున్నారని పంచాయతీ అధికారులను కలెక్టర్ మందలించారు. పర్యావరణం దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. దిగువ ప్రాంతంలో పదివేల ఎకరాలకు సాగునీరు వెళ్లాల్సి ఉండగా చెత్త వేయడంతో కాల్వ పూడిపోతుందన్నారు. తద్వారా పర్యావరణం దెబ్బతింటుందని, ప్రజలకు నష్టం వాటిల్లుతుంటే పట్టించుకోరా అంటూ నిలదీశారు. డంపింగ్ యార్డ్ కోసం కేటాయించిన స్థలంలో చెత్త వేయనివ్వడం లేదని, కొందరు కోర్టులో కేసు వేశారని పంచాయతీ సెక్రెటరీ, ఉప తహశీల్దార్‌లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సమీపంలోని స్మశాన స్థలం, మిగిలిన కాళీ స్థలాలపై కలెక్టర్ ఆరా తీశారు. యుద్ధ ప్రాతిపదికన చెత్త తొలగించాలని పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తక్షణమే భూమి సర్వే చేసి 50 సెంట్లు భూమిని ఎస్‌డబ్ల్యూపిసికి కేటాయించాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడం లేదని, పంచాయతీ అధికారుల పర్యవేక్షణ కొరబడిందన్నారు. నూతనంగా కేటాయించే స్థలంలో చెత్త సంపద కేంద్ర ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు, పనుల మంజూరుపై అధికారికంగా ఉత్తర్వుల రాగానే కాల్వలో గుర్రపు డెక్క వెంటనే తొలగించాలన్నారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జల వనరుల కాల్వల పర్యవేక్షణ ఈఇ మురళి కష్ణ, ఆర్డీవో పి గ్లోరియా, ఆర్ అండ్ బి డిఈ అరుణ కుమారి తదితరులు ఉన్నారు.

చందోలు మేజర్ పంట కాల్వను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో పిట్టలవానిపాలెంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఖాజీపాలెంలోని డాక్టర్ డి.ఎస్. రాజు జూనియర్ కళాశాలలను మంగళవారం బాపట్ల అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా అధికారులు పటిష్ట మైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమనాస్పదంగా సంచరిస్తూ వుంటే వెంటనే వారిని విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ విధమైన మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీతో పాటు చందోలు ఎస్సై ఇతర అధికారులు సిబ్బంది ఉన్నారు.

తనిఖీ చేస్తున్న అడిషనల్ ఎస్పీ

ఉపాధి కూలీలకు అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-పొన్నలూరు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో డాక్టర్ సుజాత అధ్యక్షతన ఉపాధి హామీ పథకం సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వమించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కూలీలకు అవగాహన కల్పించి ఉపాధి హామీ పనులకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకంలో వందరోజులకు దగ్గరగా ఉన్న కుటుంబాలకు మిగిలిన రోజులు కల్పించి వంద రోజులు పూర్తి చేయాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంకుడు గుంతలు నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మాచర్ల, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అదే వెనుకబాటు..!

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక సర్వేలోనూ జిల్లా స్థితి ఎలా ఉందో విదితమవుతోంది. జిల్లాలో ఉన్న సహజవనరులను సద్వినియోగం చేసుకున్న పరిస్థితి లేనందున జనజీవన పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. వెనుకబాటుతనం అలాగే కొనసాగుతోంది. ఫలితంగా ప్రజలూ పేదరికంలో ఉన్నారు. పేదరికంలో 13 జిల్లాలలో పోలిస్తే జిల్లా పదోస్థానంలో ఉంది. పేదరికం తీవ్రత 43.60 శాతంగా నమోదైంది. హెడ్‌కౌంటు రేషియో చూస్తే జాతీయస్థాయిలో వందకు 6.28 శాతం మంది జిల్లాలో ఉన్నట్టు తేలింది. ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల అమలు ఎలా ఉందనేదీ వెల్లడించారు. ప్రతి పేదవాడికీ ఇంటిని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో 73,113 ఇళ్లు మంజూరు చేయగా వాటిల్లో 25,324 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లను కూడా నిర్మించుకోలేని స్థితిలో పేదలున్నారని స్పష్టమవుతోంది. అక్షరాస్యత శాతం 1981 జనాభా లెక్కల ప్రకారం 53.4 శాతం ఉండగా 1991 లెక్కల ప్రకారం 69.3 శాతం ఉంది. 2011 లెక్కల ప్రకారం 63.08 శాతంగా ఉంది. వైద్యంలో ఎన్టీఆర్ వైద్యసేవల పథకాల కింద 2,93,335 మంది వైద్యసేవలు పొందారని గణాంకాలు చూపారు. వ్యవసాయ భూమికి నీటి వసతి 5,49,554 ఎకరాలకు కల్పించారు. జిల్లా నుంచి ఆదాయాలూ ఉన్నప్పటికీ వాటిని తిరిగి జిల్లాకు ఎంత ఖర్చు చేస్తున్నారన్నదే ప్రశ్నగా ఉంది. రవాణారంగం నుంచే ఏటా రూ.128 కోట్లు వసూలవుతోంది. మార్కెట్ సెస్‌లు రూ.14 కోట్లు వస్తోంది. జిల్లా నుంచి ఎగుమతుల్లో గ్రానైట్ రొయ్యలను ప్రధానంగా చూపారు. వివిధ రంగాల్లో జిల్లా పరిస్థితి ఏమిటన్నదీ నివేదికలో వెల్లడించారు. వెనుకబాటుకు, పేదరికానికి కారణం జిల్లాలో ఉన్న సహజవనరులను వినియోగించుకోలేకపోవడమే.. సాగునీరు, తాగునీటి కోసం ఇప్పటికీ ఇక్కట్లు తప్పడం లేదు. జిల్లాలో కీలకమైన వెలిగొండ పూర్తయితే 4.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు ఇవ్వొచ్చు. అయితే బడ్జెట్‌లో దీనికి కేటాయించిన నిధులు చూస్తే ఇది ఎప్పటికి పూర్తవుతుందో స్పష్టత లేదు. 2026 నాటికి పూర్తిచేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు లేవు. నిధుల కేటాయింపుల్లోనే నిర్లక్ష్యం ఉంది. వెలిగొండ వస్తే వెనుకబాటును అధిగమించడానికి వీలుంది. కనిగిరి ప్రాంతంలో ఫ్లోరిన్ పీడకు ప్రత్యామ్నాయం దొరుకుతుంది. రైతులకు గిట్టుబాటు ధర కూడా ఎండమావిగా మారింది. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోకుంటే దాని ప్రభావం మిగతా రంగాలపైనా పడుతుంది. ఉపాధి లేక ఇప్పటికీ వలసలు కొనసాగుతున్నాయి. ఏటా లక్ష మందికి పైగా వలస పోతున్నారు. జిల్లాలో సొంతూళ్లను వదిలి పట్టణాలకు పొట్టచేత పట్టుకొని పోతున్నారు. కనిగిరి, కందుకూరు, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల నుంచి వలసలు కొనసాగుతున్నాయి. పరిశ్రమలు ఏర్పాటు జరిగితేనే స్థానికంగా ఉపాధి దొరుకుతుంది. అప్పుడు వలసలు ఆగుతాయి. అందుకు నిర్దేశించిన దొనకొండ, కనిగిరి పారిశ్రామికవాడలు ఏర్పాటు చేస్తే పేదలకు మేలు జరుగుతుంది. సాగునీటి వసతిని విస్తరించేందుకు సాగర్ రెండో దశ చేపట్టాల్సి ఉంది. అది ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉంది. ఏదేమైనా ఆర్థిక సర్వే జిల్లా వెనుకబాటును, పేదరికాన్ని మరోసారి గుర్తు చేసింది. దీన్ని అధిగమించాల్సిన అవసరం ఉంది. మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో ముందుకు సాగాలి. ఆ దిశగా పాలకులు చర్యలు చేపట్టాలి.

లైంగిక వేధింపుల చట్టాలపై

అవగాహన కలిగి ఉండాలి

డిఎంహెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

లైంగిక వేధింపుల చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి ఆధ్వర్యంలో మంగళవారం జిజిహెచ్ ఆర్‌బిఎకె కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డిఎంహెచ్ మాట్లాడుతూ కార్యాలయాలు, ఇతర కర్మాగారాలలో పనిచేసే మహిళలు, విద్యాసంస్థలలో చదువుచున్న బాలికలకు లైంగిక వేధింపులను ఎదుర్కొనటానికి సరైన అవగాహన అవసరమన్నారు. మహిళలు, బాలికలకు అందుబాటులో ఉన్న చట్టాలపై అవగాహన పెంపొందించటానికి శిక్షణా కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. లైంగిక వేధింపులకు గురైన మహిళలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే విధానం, సామర్థ్యాన్ని పెంపొందించవచ్చన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అంతర్జాల వ్యవస్థను ఉపయోగించుకొని మహిళా చట్టాలు, ముఖ్యంగా లైంగిక వేధింపుల చట్టంపై నిత్యం అవగాహన కల్పించాలన్నారు. జిల్లా మానసిక వ్యాధుల నిపుణులు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న ఫోక్సో చట్టంపై మహిళలకు అవగాహనా కల్పించటం, ఫిర్యాదు దారి వ్యవస్థను బలోపితం చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు, పిల్లలు లైంగిక దోపిడీ, దుర్వినియోగానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. లైంగిక దోపిడీ ప్రమాదాన్ని తగ్గించడానికి మాత్రమే కాకుండా, దుర్వినియోగం జరిగినప్పుడు అవసరమైన ప్రతిస్పందనను అందించడానికి మానవతా సహాయ కార్యక్రమాలను అందించడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె, ఎన్‌సిడి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ భగీరథి, డిఇఒ ఏ.కిరణ్ కుమార్, డైస్ తిరుపతి సైకాలజిస్ట్ సుప్రజ దేవి, ఆత్మకూరు సైకాలజిస్ట్ గిరి రంగ వరప్రసాద్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్, బధిరుల కళాశాల ప్రిన్సిపల్, అన్ని మండలాల విద్యా శాఖాధికారులు, డాక్టర్ ప్రీతమ్, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలో వ్యాధులు గుర్తించాలి

ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఒంగోలు రంగారాయుడు చెరువు వద్ద ఉన్న పశు సంవర్ధక శాఖ సమావేశ మందిరంలో కన్ను, చెవి, ముక్కు, నాలుక అత్యవసర చికిత్సా విధానంపై వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులకు శిక్షణా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ వైద్యాధికారులు ప్రతిరోజు పిహెచ్‌సి పరిధిలో ప్రాథమికదశలోనే వ్యాధులను గుర్తించి సకాలంలో సరైన చికిత్స అందిస్తే ప్రజలకు మేలు చేసినవారవుతారన్నారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ సూరిబాబు మాట్లాడుతూ గుండె జబ్బు నివారించటానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్టేమి ఇంజక్షన్ ప్రతి సామజిక ఆరోగ్యకేంద్రం ఏరియా ఆసుపత్రి, సర్వజన ఆసుపత్రులలో ఉచితంగా వేస్తారన్నారు. ఇంజెక్షన్ విలువ సుమారు రూ.45,000లని, ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్నారన్నారు. రోగికి రక్తం గడ్డకట్టకుండా ఇది పనిచేస్తుందన్నారు. డిపిఎంఒ డాక్టర్ టి.వాణిశ్రీ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం మూడు బ్యాచ్ లకు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిఒటి డాక్టర్ సువర్ణ రాజు, గిద్దలూరు పిపి యూనిట్ డాక్టర్ జుబే, డాక్టర్ హకీమ్, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు, వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీవాణి

క్షయ వ్యాధిపై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే ఆశా కార్యకర్తల సమావేశంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ బి.శ్రీ వాణి మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. కఫం కళ్ళే గళ్ళ పట్టినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. 2030 నాటికి పూర్తిగా క్షయ వ్యాధిని నిర్మూలించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య కృష్ణ, డాక్టర్ దీరేందర్ కుమార్, సురేష్ ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, విజయమ్మ, రాజమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శ్రీ సత్యనారాయణ మెడికల్ స్టోర్ అధినేత పొత్తూరి మురళీ కృష్ణ సహకారంతో హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శానంపూడి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంతగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థి దశలో మొదటి పోటీ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులను ప్రోత్సహించుటకు స్టడీ మెటీరియల్ అందజేశామన్నారు. అదేవిధంగా పేద విద్యార్థులు తక్కువ ఖర్చుతో క్రమ శిక్షణ మరియు విలువలతో కూడిన విద్యను పొందుటకు గురుకుల విద్యాలయాలు ఉన్నాయన్నారు. ప్రతిభ గల విద్యార్థులు ప్రభుత్వ పథకాలు అందుకొని విదేశాల విద్యను కూడా ఉచితంగా అందుకునే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని తెలియజేశారు. సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వీరమ్మ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించినప్పుడు ఉన్నత స్థాయికి వెళ్తారన్నారు.

దాతలు అందజేసిన అట్టలతో విద్యార్థులు

పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గణిత ఉపాధ్యాయుడు చక్కా కోటేశ్వరరావు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి కోటేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ హరిబాబు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కేవీ శేషారావు, జిల్లా కోశాధికారి వెంకట్రావు, పాఠశాల ఉపాధ్యాయులు శరత్ చంద్ర, శ్రీనివాసన్, రమేష్ బాబు, సుబ్బారెడ్డి, కృష్ణ కుమార్, సాయి కిషోర్, ధనలక్ష్మి, నిర్మల మేడం, ఉమామహేశ్వరి, పద్మశ్రీ, షకీలా తదితరులు పాల్గొన్నారు.

దామచర్ల సత్య ఫ్లెక్సీలు తొలగింపు

దామచర్ల సోదరుల మధ్య ముదిరిన వివాదం

ప్రజాశక్తి-ఒంగోలు

మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేస్తోన్న ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారుల ఆదేశాల మేరకు తొలగించారు. పట్టణంలో పనులు జరుగుతున్నందున వాటికి ఆటంకంగా ఉన్నందున ఫ్లెక్సీలు ఏర్పాటుకు అనుమతిలేదని కమీషనర్ వెంకటేశ్వరరావు ఆదేశాలు ఇచ్చారు. అయితే దామచర్ల సత్య పుట్టిన రోజు సందర్భంగా ఈ నిర్ణయం తీసుకోవడం వివాదాస్పదంగా మారింది. నెల్లూరు బస్టాండు వద్ద ఆయన కంపెనీ సమీపంలో ఈ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. పట్టణ పరిధిలోని ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలతోపాటు సంఘమిత్ర ఆసుపత్రి వద్ద రోడ్డుకు ఇరువైపులా పెట్టిన బోర్డులను కూడా తీసేశారు. ఈ వ్యవహారం రాజకీయ కోణంలో చర్చ సాగుతోంది. ఎమ్మెల్యే దామచర్ల పాత్రతోనే ఇదంతా జరుగుతోందని మారిటైంబోర్డు ఛైర్మన్ సత్య వర్గీయులు గుర్రుగా ఉన్నారు.

ఫ్లెక్సీలు తొలగిస్తున్న దృశ్యం

ఇటు దామచర్ల సత్య కుటుంబంలోనూ ఈ వ్యవహారం చర్చగా మారింది. పార్టీవర్గాల్లోనూ తీవ్ర చర్చకు దారితీసింది. ఫ్లెక్సీల తొలగింపు వ్యవహారంతో దామచర్ల సోదరుల వివాదం మరింత ముదిరిందనే చర్చ సాగుతోంది. ఫ్లెక్సీల తొలగింపుపై సత్య అనుచరులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో వరప్రసాద్

పోషకాహారంతో ఆరోగ్యం

ఎంపీడీవో శ్రీనివాస వరప్రసాద్

ప్రజాశక్తి-మద్దిపాడు

పోషకాహారం ఆరోగ్యానికి ఎంతో మేలు అని ఎంపీడీవో శ్రీనివాస వరప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని మండల పరిషత్ సర్వసభ్య సమావేశ మందిరంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నేటి పరిస్థితులలో పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకునే విధంగా చూడాలని అన్నారు. అదేవిధంగా బాల్యవివాహాలు జరగకుండా చూడాలని సూచించారు. తహశీల్దార్ సుజన్ కుమార్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకుంటే ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవని అన్నారు. ఎంఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ 0-6 సంవత్సరాల పిల్లలందరూ ఎలిమెంటరీ స్కూల్లో చేర్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పద్మావతి, శివ నాగరాజా, ఎమ్మెస్ కే, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలోని బింగినపల్లి, ఊళ్లపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ నిర్మలాకుమారి మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ ప్రభుత్వం నుంచి అందే పథకాలు పొందాలంటే 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను కచ్చితంగా కలిగి ఉండాలన్నారు. ప్రతి రైతు స్థానిక రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలన్నారు. మండల పరిధిలో ఇప్పటివరకు 3,060 మంది రైతులు నమోదయినట్లు తెలిపారు. మిగిలిన రైతులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వి.సుధాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ జహీర్, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీ లక్ష్మీ, శివ పార్వతి, రైతులు పాల్గొన్నారు.

మద్దిపాడు: ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలని డిడిఏ రామ్మోహన్ రావు అన్నారు. మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. డీడీఏ రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం అన్ని గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నమోదు చేస్తున్నారని, ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలన్నారు. శనగ పంట సస్యరక్షణ గురించి రైతులకు సూచనలు ఇచ్చారు. ఏడిఏ వెంకట్రావు మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.రమేష్ బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీడీఏ రామ్మోహన్‌రావు

మహిళా సాధికారత వారోత్సవాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డీజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచనలతో జిల్లా పోలీసు శాఖ మార్చి 1వ తేదీ నుండి "మహిళా సాధికారత వారోత్సవాలను" జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. "మహిళా సాధికారత వారోత్సవాలలో" భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. సోషల్ మీడియాలో మహిళల గోప్యతకు డిజిటల్ భద్రత అవసరం, ఆత్మరక్షణ అనేది ఒక ఎంపిక కాదు అవసరం, మహిళలకు సురక్షితంగా పనిచేసే ప్రదేశం- వేధింపులపై మౌనాన్ని వీడడం, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు సురక్షితం-సవాళ్లు వాటి పరిష్కారాలు, మహిళల భద్రతకు భరోసా ఇవ్వడంలో పురుషుల పాత్ర అనే అంశాలపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేయనున్నారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి అవగాహన కల్పించడం, మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలియజేయడం, అలాగే మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకొని ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జన్మదిన శుభాకాంక్షలు...
ప్రకాశం జిల్లా అభివృద్ధిలో
తమదైన చెరగని ముద్ర వేసుకున్న
దామచర్ల కుటుంబ
రాజకీయ వారసులుగా
కొండేపి నియోజకవర్గానికి
అభివృద్ధి స్ఫూర్తి ప్రదాతగా తనకంటూ
ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని
కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్
మా యువకిశోరం శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారికి
ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అభినందనలతో...
వేల్పుల సింగయ్య
చీమకుర్తి కృష్ణ
షేక్ సంధాని భాష
కూనపు రెడ్డి వెంకట సుబ్బారావు
మించల బ్రహ్మయ్య
సుదర్శి ప్రసాదరావు(చంటి)
సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు
చిగురుపాటి శేషగిరి
బైరపునేని మోహన్ రావు
మలినేని సింగయ్య
గుదే వెంకటేశ్వర్లు
పి.శ్రీనివాసరావు
సైకం చంద్రశేఖర్ సర్పంచ్,పాకల
గాలి హరిబాబు
నక్క బ్రహ్మేశ్వరరావు ఉపసర్పంచ్
కుర్రా సుబ్బారావు
ఇమ్మడిశెట్టి రామారావు
కల్లగుంట నరసింహ
గర్నపూడి సుబ్రహ్మణ్యం
మోటుపల్లి వెంకటేశ్వర్లు
కోటా శ్రీను
కోటా శ్రీను
శీలం సుబ్రహ్మణ్యం
అర్రే బోయిన బ్రహ్మయ్య
సన్నెబోయిన శ్రీనివాసులు(దక్షిణం)
బాయిరెడ్డి వెంకట మురళీధర్ రావు
కానాల బాలాజీ
నూతలపాటి చైతన్య
పులి మాలకొండయ్య
ఎస్‌కె మీరావలి (కనుమల్ల)
సన్నెబోయిన మాలకొండయ్య
పూడి రోసిరెడ్డి
షేక్ యస్దాని
పఠాన్ సల్మాన్ ఖాన్
వేల్పుల వెంకట్రావు
రావులపల్లి వెంకట్రావు
సాదం బ్రహ్మయ్య
మేకల అంకారావు
మేకల నరేష్
వలేటి రవిశంకర్ రెడ్డి
కేత చంద్రశేఖర్
గొాడ పేరు కిషోర్
సన్నెబోయిన ఎర్రయ్య
సోడాల దుర్గాప్రసాద్
దేపూరి కొండలరావు
తెలుగుదేశం పార్టీ - శింగరాయకొండ, ప్రకాశం జిల్లా

ప్రకాశం

బాపట్ల

జన్మదిన శుభాకాంక్షలు...
Happy Birthday
మల్లె లాంటి మంచి మనసుతో...
కల్మషం లేని వ్యక్తిత్వంతో.. అందరికీ ఆత్మీయుడుగా..
కొండపి నియోజకవర్గ ప్రజల ముద్దుబిడ్డగా..
అనునిత్యం శ్రమించే ప్రియతమ నాయకులు
రాష్ట్రమారిటైం బోర్డు ఛైర్మన్
శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారికి
జన్మదిన శుభాకాంక్షలు
కోట శ్రీహరి
అసిస్టెంట్ ఇంజనీరు
మండల ప్రజా పరిషత్ కార్యాలయం
శింగరాయకొండ - టంగుటూరు

జన్మదిన శుభాకాంక్షలు
కొండపి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రైతు బాంధవుడు ,
పేదల పాలిటి పెన్నిధి యువ నాయకులు మారిటైంబోర్డు ఛైర్మన్
శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మీరు ఇంకా అనేక
విజయాలు సాధించి ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ...
Happy Birthday
మీ..
మొలకలపల్లి రామకృష్ణ
సూరారెడ్డిపాలెం, టంగుటూరు

ప్రకాశం జిల్లా యువకిశోరానికి జన్మదిన శుభాకాంక్షలు...
ప్రకాశం జిల్లా అభివృద్ధిలో తమదైన చెరగని ముద్ర వేసుకున్న
దామచర్ల కుటుంబ రాజకీయ వారసులుగా కొండెపి నియోజకవర్గానికి
అభివృద్ధి స్ఫూర్తి ప్రదాతగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని
కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్
మా యువకిశోరం శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారికి
ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
అభినందనలతో...
యర్రమోతు శ్రీనివాసులు,
తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి, మర్రిపూడి.
రేగుల వీరనారాయణ,
నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు,
కెల్లంపల్లి.
చేరెడ్డి నరసారెడ్డి,
మండల టిడిపి అధ్యక్షులు, మర్రిపూడి.
తుళ్ళూరు వెంకట నరసింహం,
మాజీ జెడ్పిటిసి, మర్రిపూడి.
గొంటు హనుమారెడ్డి,
మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు,
మర్రిపూడి.
మలసాని కోటేశ్వరరావు
మండల తెలుగు యువత నాయకులు,
రామాయపాలెం.
గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి
తెలుగు యువత జిల్లా కార్యదర్శి,
ధర్మవరం.
యర్రం రెడ్డి వెంకటరెడ్డి,
మాజీ మండల టిడిపి అధ్యక్షులు.
మరియు మండల తెలుగుదేశం పార్టీ - మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

'పది' విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- భట్టిప్రోలు

స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు విశ్రాంత ఐఎఎస్ అధికారి బి. చక్రపాణి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వమిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ వెంకట్రావు తెలిపారు. ఉదయం 9 గంటలకుఉపాధ్యాయులకు, అనంతరం విద్యార్థులకు సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు.

సారా నిర్మూలనకే 'నవోదయం'

ప్రజాశక్తి - రేపల్లె

నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా జిల్లాలో సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాపట్ల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సారా రహిత జిల్లాకు కృషి చేయాలన్నారు. మండల పరిధిలోని గుడికాయలంక గ్రామంలో ఎక్సైజ్ సిఐ దివాకర్ తో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవోదయం కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. సారా తాగడం వల్ల కలిగే దుష్పరిణామాలు, అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజశ్రీ, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, హరీష్, మహిళా పోలీస్ శ్రావణి, పేరం విష్ణు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అద్దంకిలో నేత్రదానం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణంలోని రాంనగర్‌కు చెందిన కొండపాటూరి సుమతి (75) అనారోగ్యంతో మృతి చెందారు. సీనియర్ రొటేరియన్ విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, రోటరీ అవయవదాన డైరెక్టర్ చుండూరి మురళీసుధాకరరావు నేత్రదాన ప్రాముఖ్యత గురించి సుమతి కుమారుడు గంగాధరరావుకి వివరించారు. ఆయన అంగీకారంతో గుంటూరు పెదకాకానిలోని శంకర నేత్రాలయానికి సమాచారం అందించారు. దీంతో డాక్టర్ బిపిన్ బందం అద్దంకి వచ్చి మతురాలి కార్నియాలను సేకరించారు. మరణానంతరం కూడా ఇద్దరికి చూపును ప్రసాదించిన సుమతి ధన్యురాలు అని రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి అధ్యక్షుడు వీరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, మురళీ సుధాకరరావు, చంద్రమౌళి, షేక్ మహమ్మద్ రఫీ , రోటరీ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - పంగులూరు

శనగ కోత కూలీలతో వెళుతున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కోటపాడు గ్రామ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. బైటమంజులూరు గ్రామానికి చెందిన మహిళా కూలీలు ఆటోలో కోటపాడులో శనగ పంట కోసేందుకు బయలు దేరారు. ఘటనా స్థలం వద్దకు వెళ్లే సరికి ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో జొన్నలగడ్డ శేషమ్మ, చక్రవరం అంజనకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చిలకలూరిపేట ఆసుపత్రికి తరలించారు.

సర్వేకు సహకరించాలి : ఎంపిడిఓ

ప్రజాశక్తి- చెరుకుపల్లి

ఉద్యోగులు, నిరుద్యోగులు మరియు ఐటి ఉద్యోగస్తులకు వర్క్ ఫ్రం హోం అవకాశాలను మరింత మెరుగు పరిచేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. 18 నుంచి 50 సంవత్సరాలు కలిగిన వారికి సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం ద్వారా కలిగే ప్రయోజనాలు, సవాళ్లు మరియు మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రభుత్వానికి అవగాహనకు ఈ సర్వే తోడ్పడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రానికి చెందిన యువత స్వగ్రామంలో ఉంటూ ఉద్యోగం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. ఇంటి అద్దె తదితర ఖర్చులు తగ్గి గ్రామాలలో మౌలిక వసతులు అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందన్నారు. మండల పరిధిలోని యువత ఈ సర్వేకు సహకరించాలని ఎంపిడిఒ కోరారు. సర్వే సిబ్బంది కూడా యువతకు అవగాహన కల్పించి సర్వేను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.

అధిక దిగుబడులు సాధించాలి : ఎడిఎ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ అక్తర్ హుస్సేన్ తెలిపారు. మండల పరిధిలోని కావూరు, ఆరుంబాక గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎఒ మహేష్‌బాబుతో కలిసి వేరుశనగ, మినుము పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ వేరుశనగలో వేరు కుళ్ళు తెగులు గమనించినట్లు తెలిపారు. దాని నివారణకు ట్రైకోడెర్మా విరిడి ఫార్ములేషన్ రెండు కిలోలు, పశువుల ఎరువు 90 కిలోలు, వేప పిండి 10 కేజీలను కలుపుకొని 15 రోజులు ఉంచి తరువాత పొలంలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విఎఎలు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరు : రాయితీపై వ్యవసాయ పరికరాల కోసం రైతులు ఈ నెలాఖరులోపు నగదు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఎఒ ఉయ్యూరు లోకేశ్వరి తెలిపారు. మండల పరిధిలోని మూల్పూరు, పెదపూడి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ శ్రీకాంత్, వ్యవసాయ సహాయకులు పద్మిరాజు, మణి పూజ్య, రైతులు పాల్గొన్నారు.

కారంచేడు : మండలంలోని జరుబులవారిపాలెం, నాయుడువారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ సుధీర్‌బాబు మాట్లాడుతూ ఈకెవైసి చేయించుకోనేందుకు బుధవారంతో గడువు ముగిస్తుందన్నారు. ఇప్పటి ఈకెవైసి చేయించుకోని వారు వెంటనే చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కిషోర్,పశు సంవర్ధక సహాయకులు, గురవయ్య, పాల్గొన్నారు.

ఇంకొల్లు : ఈ క్రాప్ నమోదు చేయించుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని ఎఒ వేణుగోపాల్ తెలిపారు. మండల పరిధిలోనిసుబ్బారెడ్డిపాలెం, వంకాయలపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఒ మాట్లాడుతూ. రైతులు తమ పండించిన పంట ఉత్పత్తులు అమ్ముకోవాలని వ్యవసాయానికి సంబంధించిన వివిధ ప్రయోజనాలు పొందాలన్నా ఇకెవైసి తప్పనిసరి అని తెలిపారు. అనంతరం శనగ పంటను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో పంటలను పరిశీలిస్తున్న అధికారులు

కర్లపాలెం : రైతులు ఈనెల10లోపు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని కర్లపాలెం, బుద్దాము గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ రబీ పంట నమోదుకు సంబంధించిన ముసాయిదా జాబితా సామాజిక తనిఖీ కోసం రైతు సేవా సంద్రాలలో బుధవారం నుంచి ఈనెల 10 జాబితా ప్రదర్శం చనున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమములో ఎఒ సుమంత్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు భ్రమరాంబ ,బాజీ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు : మండల పరిధిలోని ఇనగల్లు, దేవరపల్లి గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అధికారులు మొక్కజొన్న, శనగ పంటను సందర్శించారు. అనంతరం ఎఒ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మొక్క జొన్న పంటలోకత్తెర పురుగు ఉదతిని నివారించటానికి రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వేప నూనెను పిచికారీ చేయాలన్నారు. మొక్క జొన్న విత్తిన 15-20 రోజుల లోపు లింగాకర్షక బుట్టలు ఒక ఎకరాకు 6 నుంచి 8 ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి వై .శ్రీకాంత్, రైతు సేవ సిబ్బంది ఝాన్సీ, మెహరుని, పోకూరి శ్రీనివాసరావు, ఎంపిటిసి రవిచంద్ర , రైతులు పాల్గొన్నారు.

యద్దనపూడి : మండల పరిధిలోని గన్నవరం, పూనూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మేరిమ్మ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్ట పడి పండించిన పంటలను దళారుల ద్వారా అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మార్కెఫెడ్ ద్వారా అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలన్నారు. భూమి ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో విఎఎ హరీష్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నగరం : ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులందరూ తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని ఎఒ రమేష్‌బాబు తెలిపారు. ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలలో విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పెద్దవరం రైతు సేవా కేంద్రంలో రైతు విశిష్ఠ గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వై.కోమలి , పి. కష్ణ మోహన్ వ్యవసాయ విస్తరణ అధికారి కె. నాగ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- వేమూరు

మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చుండూరు సెక్టార్ పరిధిలో భేటీ బచావో - భేటీ పడావో నినాదంతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. సెక్టార్ సూపర్ వైజర్ శకుంతల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాలను అరికట్టాలని, బాలిక విద్య ఇంటికి ఆనందం అనే నినాదంతో ర్యాలీ నిర వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్ వైజర్ జి. శకుతల మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు అధిక పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను ఆహారంగా తీసు కోవాలన్నారు. చిరుధాన్యాల ద్వారా రక్తహీనతను నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ సుదీప,సూపర్ వైజర్ నాగరాజకుమారి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : భట్టిప్రోలు ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని ఐలవరం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన మహిళలు, సంతోషకరమైన మహిళలు అలాగే అంశంపై సెక్టార్ సూపర్‌వైజర్ సంపూర్ణ అవగాహన కల్పించారు. పోషకాహారం వినియోగం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆహారం, మైప్లేట్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కొల్లూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు కొల్లూరు-3 అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిడిపిఒ గన్నవరపు విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్త్ ఉమెన్ అండ్ హ్యాపీ ఉమెన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం సంధ్యారాణి మాట్లాడుతూ మహిళలందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని మిల్లెట్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఒ, ఎఎన్ఎం, ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

వేమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, విద్యార్థులు

సంతమాగులూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సంతమాగులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ డి.సుధ, ఎంపీపీ యలమంద, ఎంపీడీవో జ్యోతిర్మయి, తహశీల్దారు రవిబాబు, ఎంఇఒ కోటేశ్వరరావు, దినేష్ కుమార్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రమీల, విద్యార్థులు, పంచాయతీరాజ్ ఎఇ నాగేశ్వరరావు, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

కొల్లూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి ఏడుకొండలు ఆధ్వర్యంలో కొల్లూరు శ్రీ సాయి వాసవీ విద్యానికేతన్ హై స్కూల్‌లో వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

యద్దనపూడి : మండల పరిధిలోని పడమట పెద్దివారిపాలెంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ సుభద్ర మాట్లాడుతూ హెల్దీ ఉమెన్ - హ్యాపీ ఉమెన్ కోసం మిల్లెట్స్‌తో వంటకాలు చేసుకొని తినాలని తెలిపారు. మిల్లెట్స్‌తో వంటకాలు ఎలా తయారు చేయాలో డెమో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సుజాత, అంగన్‌వాడీలు, గర్భిణులు, పాల్గొన్నారు.

చెరుకుపల్లి : బాలికలు అన్ని రంగాలలో ముందు ఉండాలని ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా కావూరు వినాయక్రమం బాలికల గురుకుల పాఠశాలలో మహిళా సాధికారతపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేటి సమాజంలో పురుషులతో పోటీపడి ఉద్యోగ, వ్యాపార, క్రీడా రంగాలలో తోపాటు అన్ని రంగాలలో బాలికలు మంచి ప్రతిభ కనబరుస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఇంకొల్లు : మహిళలు తమకు ఎదురవుతున్న వివిధ సవాలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఎపిఎం అనురాధ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో జాతీయ మహిళా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పని ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు అనే అంశంపై చర్చ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, డిపిఎం లక్ష్మణాచారి, మహిళలు పాల్గొన్నారు.

ఇంకొల్లు : చిరుధాన్యాలు పౌష్టికాహారంతో సమానమని, వాటిని తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్ వైజర్ వందనకుమారి తెలిపారు. మహిళా జాతీయ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా దిద్దుకూరులో చిరుధాన్యాలను మంగళవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు చిరుధాన్యాలతో వంటకాలు తయారు చేసి ప్రదర్శించారు. వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి మహిళలకు వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్ వాడీలు, మహిళలు పాల్గొన్నారు.

పర్చూరు : యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని సిడిపిఒ జి.సుభద్ర తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో యోగ నిర్వహించారు. పిల్లలు, మహిళలు చేత యోగ చేయించారు. ఆరోగ్యవంతమైన మహిళ మరియు ఆనందమైన మహిళ కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ దీపా దేవి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రకాశం

బాపట్ల

పెద్దాయన ఆశయాలతో ముందుకు..

- దామచర్ల ఆంజనేయులు వారసుడిగా రాజకీయాల్లోకి సత్య..
- రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేకత చాటుకుంటున్న యువ నేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొండపి నియోజకవర్గంలో దామచర్ల ఆంజనేయులు పేరు తెలియని వారెవరూ ఉండరు. ఆయనను అందరూ 'పెద్దాయన' అని పిలుస్తారు. ఆయన వారసుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య) పెద్దాయన ఆశయ సాధన కోసం ముందుకెళుతున్నారు. బుధవారం దామచర్ల సత్య పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కథనం.. ▶ 15లో

ప్రధాన మంత్రి మోడీతో దామచర్ల సత్య (ఫైల్)

మంత్రి నారా లోకేష్‌తో దామచర్ల సత్య (ఫైల్)

అపరిశుభ్రంగా 'మండల పరిషత్' ఆవరణ

చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న పరిసరాలు • దుర్గంధం వెదజల్లుతున్న వైనం • విష పురుగులతో భయపడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు మండల పరిషత్ కార్యాలయం చుట్టూ చెత్తాచెదారం చేరి పరిసరాలు అపరిశుభ్రంగా, అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. కార్యాలయం ఆవరణలో చుట్టూ పిచ్చి మొక్కలు పెరగడంతో విష సర్పాలకు నిలయంగా మారింది. దీంతో వివిధ పనుల మీద కార్యాలయానికి వచ్చే ప్రజలు, పనిచేసే కార్యాలయ సిబ్బంది ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని భయభ్రాంతులకు గురవుతు న్నారు. నిత్యం అభివృద్ధి అధికారులు విధులు నిర్వహించే ఈ కార్యాలయం పరిసరాల్లోనే ఇలాంటి పరిస్థితి నెలకొంటే, ఇక మండలంలోని గ్రామాలలో ఏ మేరకు పారిశుధ్యం పనులు నిర్వహిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం వారానికోసారి ప్రభుత్వ కార్యాలయాలలో, గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు, ఎంపీడీవోలకు సూచిస్తున్నప్పటికీ ఈ కార్యాలయ ఆవరణలో పారిశుధ్య పనులు చేయించడంలో మాత్రం ఇక్కడ ఎంపీడీవో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నా రనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్కడక్కడ మాత్రమే తూతూమంత్రంగా పారిశుధ్య పనులు చేసి, మమ అనిపిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. దీంతో గ్రామాల లోని పారిశుధ్యం మాట దేవుడెరుగు, సాక్షాత్తూ మండల అభివృద్ధి కార్యాలయం చుట్టే చెత్తాచెదారం, చిత్తు కాగితాలు, విపరీతంగా పెరిగిన పిచ్చి చెట్లతో పేరుకు పోయి పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. కార్యాలయం డాబాపై నిత్యం ట్యాంక్ నుంచి నీరు పొర్లి, కారడంతో మురుగు ఏర్పడి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో కార్యాల యానికి వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏదైనా పారిశుధ్య సమస్యలు ఉంటే ఎంపీడీవోకు విన్నవిం చుకుంటామని, అలాంటిది ఎంపీడీవో కార్యాలయమే అపరిశుభ్రంగా ఉంటే ఎవరికి మొరపెట్టుకోవాలో తెలియని దుస్థితిలో ఉన్నామని ప్రజలు అంటున్నారు. ఎంపీడీవో మొదట తన కార్యాలయం చుట్టూ పారిశుధ్య పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు. మండల అభివృద్ధి అధికారి గ్రామాలలో పారిశుధ్య పనుల గురించి పంచాయతీ కార్యదర్శులకు చెప్పి చేయించాల్సి ఉంది. కానీ ఈ మండలంలో దానికి భిన్నంగా తన కార్యాలయం కిటికీ పక్కనే ఉన్న అపరిశుభ్రతనే తొలగించుకోకపోతే, పంచాయతీ సిబ్బంది చేత ఏ విధంగా పారిశుధ్య పనులు చేయిస్తారోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

చెత్తాచెదారాలతో నిండిన కార్యాలయం కుళాయి వద్ద ప్రాంగణం

పిచ్చి మొక్కలతో చిట్టడవిని తలపిస్తున్న ఎంపీడీవో కార్యాలయం


తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

చెంచు గిరిజనులకు ఇళ్ల పట్టాలివ్వాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రి పాలెం గ్రామ పంచాయతీ పరిధిలో గల హనుమంతుని చెంచుగూడెంలో నివసిస్తున్న చెంచు గిరిజనులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని మంగళవారం తహశీల్దార్ శైలేంద్ర కుమార్‌ను వెంకటాద్రిపాలెం సర్పంచ్ బోడా శ్రీశైలపతినాయుడు, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ చెవుల అంజయ్య కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమంతుని చెంచుగూడెంలో చెంచు గిరిజనులు కొన్నేళ్ల నుంచి పూరి పాకల్లో నివసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేయాలంటే ఇళ్ల పట్టాలు కావాల్సి ఉందన్నారు. ఇళ్ల పట్టాలు లేని కారణంగా పక్కా గృహాలు మంజూరు కావడం లేదని చెప్పారు. దీంతో ఎన్నేళ్లయినా పూరి పాకల్లోనే జీవనం సాగించాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలిస్తే పక్కా గృహాలు మంజూరు కావడానికి అవకాశం ఉందన్నారు. హౌసింగ్ అధికారులు ఇళ్ల పట్టాలు తెచ్చుకుంటే పక్కా గృహాల మంజూరుకు ప్రతిపాదనలు పంపుతామని చెప్పినట్లు తెలిపారు. అందువేత ఇళ్ల పట్టాలు మంజూరు చేసి గిరిజనులను ఆదుకోవాలని కోరారు. వారి వెంట యర్రగొండపాలెం టిడిపి వార్డు మెంబర్ చేదూరి కిశోర్ ఉన్నారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారులు, రైతులు

మేడపిలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మండలంలోని మేడపి, ఎండూరివారిపాలెం గ్రామాలలో గ్రామ రైతు సేవ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న మొక్కజొన్న, పత్తి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె నీరజ మాట్లాడుతూ రబీలో పంటలు వేసిన రైతులు ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. పత్తి పంటను పరిశీలించి గులాబీ రంగు పురుగు నివారణ చర్యలు తెలియజేశారు. రైతులందరూ భూఆధార్ చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది జి మస్తాన్ నాయక్, పి లాలు నాయక్, రైతులు పాల్గొన్నారు.


వధూవరులను ఆశీర్వదిస్తున్న నాయకులు

వధూవరులకు నాయకుల ఆశీర్వాదం

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలం ఎడమకల్లు గ్రామంలో జరిగిన బద్దీటి వారి వివాహ కార్యక్రమంలో బద్వేలుకు చెందిన మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, ఆమె భర్త ప్రభాకర్, మాజీ ఎంపిటిసి రమేష్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులు సుఖ సంతోషాలతో కలిసి సంసార జీవితం గడపాలని, వారికి అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సంపూర్ణంగా లభించాలని కోరుతూ దీవించారు.

నిందితుడికి రిమాండ్

ప్రజాశక్తి-పుల్లలచెరువు: పుల్లలచెరువు మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో గ్రామ సమీపంలో గల పొలాలలో ఉన్న ఒంటరి మహిళపై దాడి చేసిన ఎనిబెర చార్లెస్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. నిందితుడికి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. వివరాలిలా ఉన్నాయి.. గత నెల 28వ తేదీన ఓ వ్యక్తి పొలంలో ఉన్న ఒంటరి మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసును దోపిడీ చేయాలనే క్రమంలో ఆమె మెడకి చున్నీతో బిగించి ఆమె ముఖంపై గుద్ది చంపాలని చూశాడు. ఈ మేరకు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ కేసు నమోదు చేశారు. నేరానికి పాల్పడిన వ్యక్తి ఎనిబెర చార్లెస్‌గా గుర్తించి యర్రగొండపాలెం మండలంలోని వేగినాటి కోటయ్య నగర్‌లో గల అతని నివాసంలో మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. అతడిని మార్కాపురం మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా కోర్టు నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ తెలిపారు.

విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

వాటర్ బాటిళ్ల పంపిణీ

ప్రజాశక్తి-తర్లుపాడు: తర్లుపాడు హిందూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 110 మందికి రూ.3,500 వ్యయంతో గ్రామానికి చెందిన పెరుమాళ్ల బాలమోహన్‌రావు వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ వాటర్ బాటిళ్లను ఆయన తండ్రి కీర్తిశేషులు పెరుమాళ్ల వెంకటేశ్వర్లు 13వ వర్ధంతి సందర్భంగా అందజేసినట్లు ఆయన తెలిపారు. వీటితోపాటు విద్యార్థులందరికీ స్నాక్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మస్తానయ్య, ఎస్ఎంసి చైర్మన్ పఠాన్ ఫిరోజ్ ఖాన్, ఉపాధ్యాయులు కృష్ణకుమారి, విజయ, వెంకటేశ్వర్లు, వనితాజ్యోతి, వాసవీక్లబ్ జిల్లా నాయకురాలు రంగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

6న కుల వృత్తి సంఘాలతో సమావేశం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ఆదరణ-3 పథకంపై సంబంధించిన బీసీ కార్పొరేషన్ ద్వారా ఆధునిక పనిముట్లు, వాటి నాణ్యత, కంపెనీ, ఏజెన్సీల వివరాలు సేకరించుటకు కులవృత్తిదారులు, ప్రజా ప్రతినిధులతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం జరుగుతుందని ఎంపిడివో వసంతరావు నాయక్ తెలిపారు. ఈ సమావేశానికి కులవృత్తిదారులు, ప్రజాప్రతినిధులు నూరు శాతం హాజరయ్యేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సమావేశానికి అందరూ పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరుకావాలని ఆయన తెలిపారు.

మాట్లాడుతున్న సిడిపిఒ నీలోఫర్

సమతుల్య ఆహారంతో పోషకాలు: సీడీపీవో

ప్రజాశక్తి-కంభం రూరల్

ఆరోగ్యమే మహాభాగ్యమని, సమతుల్య ఆహారం శరీరానికి సరైన మోతాదులో పోషకాలు అందేలా చేస్తుందని, సంపూర్ణ ఆరోగ్యంతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవచ్చని సీడీపీవో నీలోఫర్ అన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని రావిపాడు గ్రామంలో మంగళవారం పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషక విలువలు కలిగిన సమతుల ఆహారం, చిరుధాన్యాల విశిష్టతను తెలుపుతూ, పోషకాహార పదార్థాల నమూనాలను ప్రదర్శించి ఆరోగ్య స్ఫూర్తికి, మహిళల స్వయం శక్తికి బాటలు వేశారు. ఆరోగ్యవంతమైన మహిళలు అందరికీ ఆదర్శంగా ఉంటారని, ఆహారంలో మాక్రోన్యూట్రియెంట్స్, కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, ఫ్యాట్స్ సరైన శాతంలో ఉండేలా చూసుకోవాలంటూ మై ప్లేట్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన, బాలికా సంరక్షణ, బాలికా విద్యపై గ్రామస్తులకు అవగాహన కలిగించారు. బాల్య వివాహ రహిత సమాజం కోసం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగ చెంచులక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుక్కల బెడద నివారణకు చర్యలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలో కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకుంటామని ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 3వ తేదీన ప్రజాశక్తి దినపత్రికలో 'బెంబేలెత్తిస్తున్న వీధి శునకాలు' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో కుక్కల నివారణకు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీధి కుక్కలు ప్రజలను కరవకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశాలిచ్చామన్నారు.

ప్రజాశక్తి కథనానికి స్పందన

ఏపీఎం పోలయ్య జిల్లా కేంద్రానికి సరెండర్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండల ఏపీఎంగా పని చేస్తున్న పోలయ్యను జిల్లా కేంద్రానికి సరెండర్ చేశారు. ఇన్‌చార్జి ఏపీఎంగా సిసిఎస్‌గా పనిచేస్తున్న మూల వెంకటరెడ్డిని నియమించారు. ఈ నెల 4వ తేదీన ప్రజాశక్తి దినపత్రికలో 'వెలుగు ఏపీఎం చీకటి పనులు' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. ఏపీఎంగా పని చేస్తున్న పోలయ్య మహిళా సిబ్బంది పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, కార్యాలయాన్నే బార్‌గా మార్చుకొని మద్యం సేవించడం, మహిళా సిబ్బందిని వేధింపులకు గురి చేయడం లాంటి కార్యకలాపాలు నిర్వహించడంతో ఓ మహిళ పోలీస్ స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై ప్రజాశక్తి ప్రత్యేక కథనం ప్రచురించడంతో జిల్లా యంత్రాంగం స్పందించింది. వెంటనే ఏపీఎం పోలయ్యను జిల్లా కేంద్రానికి సరెండర్ చేస్తూ ఇన్‌చార్జి ఏపీఎంగా మూల వెంకటరెడ్డిని నియమించారు. దీంతో డ్వాక్రా మహిళలు, వెలుగు మహిళా సిబ్బంది ప్రజాశక్తికి కృతజ్ఞతలు తెలిపారు.

కోర్టు తీర్పులకూ స్పందించరా?

ఏడాదయినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు • భూ యజమానికి తప్పని తిప్పలు • గురువులకే పంగనామాలు పెడుతున్న వ్యవస్థ

ప్రజాశక్తి-మార్కాపురం

రెవెన్యూ శాఖ అధికారుల్లో కొందరి నిర్లక్ష్యం, అశ్రద్ధ కారణంగా ఆ శాఖ అభాసుపాలవుతోంది. భూ సమస్యలతో అర్జులైన వారు అవస్థలకు గురికాక తప్పడం లేదు. కోర్టు తీర్పులో నెగ్గినా... న్యాయం కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే. బాధితుడికి అనుకూలంగా కోర్టు తీర్పు వెలువడి ఏడాది దాటింది. రాచర్ల తహశీల్దారు కార్యాలయంలో మాత్రం కోర్టు తీర్పును అమలు చేసేందుకు అక్కడి అధికారులు ససేమిరా అంటున్నారు!

రాచర్ల మండలం గుడిమెట్ల గ్రామ ఇలాఖాలో సర్వే నెంబరు 1271/1లో 1.10 ఎకరాల భూమి మధిరె చిన్న పోలిరెడ్డికి చెందినది. మరో సర్వే నెంబరు 1271/2లో 0.50 ఎకరాల భూమి మరొకరి పేరుతో ఉంది. మధిరె చిన్న పోలిరెడ్డికి సంబధించి రికార్డులన్నీ సక్రమంగా ఉన్నాయి. ఆ భూమిలో అనుభవంలో ఉన్నాడు. ఆన్‌లైన్‌లో మాత్రం 1.01 ఎకరాలు మాత్రమే కనిపిస్తోంది. సర్వే నెంబరు 1271/2లో

మధిరె చిన్న పోలిరెడ్డి

0.50 సెంట్లు భూమి కలిగిన వ్యక్తికి 0.60 సెంట్ల భూమి ఆన్‌లైన్‌లో చూపుతోంది. మధిరె చిన్న పోలిరెడ్డి వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఆయనకు పది సెంట్ల భూమి తగ్గింది. దాన్ని సాధించేందుకు రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కానీ ఫలితం లేదు. మధిరె చిన్న పోలిరెడ్డి ఆ భూమికి అర్హత కలిగిన వ్యక్తి కావడంతో రికార్డులతో రెవెన్యూ కోర్టును ఆశ్రయించాడు. మార్కాపురం సబ్ కలెక్టర్ కోర్టులో 1113/2018లో కేసు నడిచింది. ఈ కేసులో ప్రత్యర్థి ఏ ఒక్క వాయిదాకు హాజరు కాలేదు. పది సెంట్లు ఎక్కువ భూమి పొందిన వ్యక్తికి ఎలాంటి హక్కులు లేకపోవడంతో వాయిదాలకు రాలేదని తేలింది. చివరగా 2024 ఫిబ్రవరి 3వ తేదీన కోర్టు తీర్పులో మధిరె చిన్న పోలిరెడ్డి నెగ్గారు. సర్వే నెంబరు 1271/1లో 1.10 సెంట్లు భూమి మధిరె చిన్న పోలిరెడ్డిదేనని, దీన్ని పరిశీలించి న్యాయం చేయాలని అప్పట్లో తీర్పును సబ్ కలెక్టర్ రాహుల్ మీనా వెల్లడించారు. ఇంతలో సార్వత్రిక ఎన్నికలంటూ తరువాత చేస్తాం... అంటూ అప్పట్లో తప్పుకున్నారు. ఎన్నికల అనంతరం పలుమార్లు మధిరె చిన్నపోలిరెడ్డి రాచర్ల తహశీల్దారు కార్యాలయం చుట్టూ తిరిగారు. పని మాత్రం జరగడం లేదు. ఉపాధ్యాయ వృత్తి పరంగా ఉన్న సెలవులన్నీ ఆ భూ సమస్య పరిష్కారం కోసం వినియోగించుకున్నారు. ఈ ఏడాది జనవరిలో జరిగిన రెవెన్యూ సదస్సులోనూ ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయారు. కానీ పట్టించుకోలేదు. కుంటిసాకులతో కాలం గడుపుతున్నారు. అక్రమంగా పది సెంట్ల భూమిని కొట్టేసిన వ్యక్తి రాజకీయ పలుకుబడితో అధికారులపై ఒత్తిడి చేస్తూ... బాధిత ఉపాధ్యాయుడు చిన్న పోలిరెడ్డికి న్యాయం జరగకుండా అడ్డుపడుతున్నట్లు తెలిసింది. కోర్టు తీర్పు వెలువడి ఏడాది దాటినా తీర్పు అమలు చేయాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కించడం ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రెవెన్యూ శాఖ
భూమి రికార్డుల వివరములు

Home | Administration | Masters | Land Holdings | Mutations & Corrections | PPB & Meeseva | BBC | Section 22-A

జిల్లా: ప్రకాశం-Prakasam (8)
Webland Version 2.0
గ్రామము : గుడిమెట్ల(835012)
SUBMIT
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రెవెన్యూ శాఖ
Dispute Register Report as on 26-Jul-2024
జిల్లా పేరు: ప్రకాశం-Prakasam (8) | మండలం పేరు : రాచర్ల (35) | గ్రామం పేరు : గుడిమెట్ల(835012)

Serial Number	Dispute ID	Survey Number	Dispute Remarks	Dispute Description	Case OR File Number	Present Status	Petitioner Na
1	17624	1271-1	Case is pending in RDO Court.	Revenue Court-ROR Appeals	Rc.A/1113/2018	Notices Issued	
2	17625	1271-2	Case is pending in RDO Court.	Revenue Court-ROR Appeals	Rc.A/1113/2018	Notices Issued	
3	19383	1316-1	disute	Revenue Court-RoR	18/2020	Notices Issued	madhire nem

Print
Designed & Developed by : National Informatics Centre, Vijayawada, A.P.
Disclaimer : Content on this website is published and managed by CCLA, Vijayawada.

ఇంకా కోర్టు పరిధిలో ఉన్నట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తున్న దృశ్యం



రెవెన్యూ సదస్సులో ఇచ్చిన రశీదు

సిఎం పర్యటనకు కదిలిన యంత్రాగం

హెలీప్యాడ్, బహిరంగ సభ ఏర్పాట్లలో అధికారులు

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 8వ తేదీన మార్కాపురం రానున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా మహిళలతో సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి భారీ స్థాయిలో మహిళలను తరలించాలనే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. సిఎం చంద్రబాబు రాక సందర్భంగా హెలిప్యాడ్‌ను సిద్ధం చేస్తున్నారు. మార్కాపురం పట్టణ శివారు ప్రాంతంలోని తర్లుపాడు రోడ్డులో గల శ్రీసాయి బాలాజీ హైస్కూల్ వద్దగల హెలిప్యాడ్‌ను మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్, తహశీల్దారు కె.చిరంజీవిలు మంగళవారం పరిశీలించారు. మహిళలతో సమావేశం నిర్వహించేందుకు ఎస్‌వికెపి కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. వీటితో పాటు జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో హెలిప్యాడ్, దరిమడుగు గ్రామంలో మహిళలతో సమావేశం ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన కూడా ఉంది. ఎంపిక చేసిన ప్రదేశాలను కలెక్టర్ తమీమ్ అన్సారియాతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మంత్రులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు పరిశీలించిన తరువాత హెలిప్యాడ్, బహిరంగ ప్రదేశాలు ఎక్కడ అనేది ఖరారు చేయనున్నట్లు తెలిసింది.

హెలిప్యాడ్ పరిశీలనలో సబ్ కలెక్టర్ త్రివినాగ్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: తహశీల్దార్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని సంత నూతలపాడు తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దిన వారోత్స వాల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో నాలుగో రోజున ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన కార్యక్రమంలో తహశీ ల్దారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్య క్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తహశీ ల్దారు ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రతి మహిళ రోజుకు ఒక గంట పాటు ఆర్థిక స్వాతంత్ర్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నేటి సమాజంలో మహిళల పాత్ర కీలకమన్నారు. జడ్పీటీసీ దుంపా రమణమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల బలోపే తానికి టీచర్లు చేస్తున్న కృషిని కొనియాడారు. చిన్నారులు పాఠశాలలకు వెళ్లేముందు వారికి పాఠశాలల పట్ల మరింతగా శ్రద్ధ పెంచేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు దోహదపడనున్నాయని అన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు తయారుచేసిన పోషకాహారాలతో ప్రదర్శన నిర్వహించారు. వీటిని తహశీల్దారు వి ఆదిలక్ష్మి, జెడ్పిటిసి డి రమణమ్మ, వెలుగు ఎపిఎం టి బాబురావు, మండల పరిషత్ ఏవో విజయలక్ష్మి సీనియర్ అసిస్టెంట్ శకుంతల, సిహెచ్‌ఓఆర్ ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పి నాగలక్ష్మి, ఆర్ పార్వతిబాయి తదితరులు తిలకించి తయారుచేసిన టీచర్లను అభినందించారు.

పోషకాహార ప్రదర్శనలో తహశీల్దారు ఆదిలక్ష్మి, జడ్పీటీసీ రమణమ్మ తదితరులు

260 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటు సారా నిర్మూలనకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం వెంకటరెడ్డి సిబ్బందితో కలిసి తిమ్మాపురం గ్రామంలో దాడులు నిర్వహించి మోటార్ సైకిళ్లపై నాటు సారాయి తీసుకెళు న్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అలాగే నాటు సారా రవాణాకు ఉపయోగిస్తున్న రెండు మోటార్ సైకిళ్లను కూడా సీజ్ చేశారు. నాటు సారా తయారీకి సిద్ధం చేసిన 260 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. 270 కేజీల బెల్లం కూడా సీజ్ చేశారు. పనుకుమడుగు గ్రామంలో సర్పంచ్, విఆర్వోలతో కలిసి గ్రామస్తులకు నాటు సారా వల్ల అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. చేయి చేయి కలిపి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమైన నాటు సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారాను స్వాధీనం చేసుకున్న దృశ్యం

అవగాహన కార్యక్రమంలో ఐజిడి బృందం

పోషకాహారంపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-తర్లుపాడు: తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐజిడి (ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్‌మెంట్) సంస్థ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అయోడిన్ లోపం, ఐరన్ లోపం, సమతుల ఆహారంపై విద్యార్థులకు వివరించారు. ఆహారం తీసుకోవడం ఆనందం కోసం కాకుండా ఆరోగ్యం కోసమంటూ, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై విద్యార్థులకు క్విజ్‌ను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐజిడి సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్, మార్కాపురం, తర్లుపాడు మండలాల కోఆర్డినేటర్ టి రంగలక్ష్మి, పొదిలి మండల కోఆర్డినేటర్ ఎంవి నారాయణమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్, ఉపాధ్యాయులు బ్రహ్మానందం, ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పి లలిత, ఎస్ పద్మావతి, అచ్చమ్మ, జి శివమ్మ, ఎం నాసరమ్మ, బి సత్యనారాయణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐటిడిఏ పీవో వెంకట శివప్రసాద్

విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంచాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఐటిడిఏ పరిధిలో నడుస్తున్న అన్ని పాఠశాలలు, కళాశాలలో పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణతా శాతం పెంచాలని ఐటిడిఏ పీవో వెంకట శివప్రసాద్ తెలిపారు. మంగళవారం పెద్దదోర్నాలలోని ఈఎంఆర్ఎస్ పాఠశాలలో మూడు జిల్లాల పరిధిలోని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గురుకులం ప్రిన్సిపాల్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగనున్న పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా మంచి మార్కులు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులందరూ గూడెం వారిగా హౌస్ హోల్డ్ సర్వే నిర్వహించాలని తెలిపారు. గూడెంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఫుడ్ బాస్కెట్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ఏఎంఓపీ రామాంజనేయులు, ఎంఈఓ కొండలరావు, గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు బి మంతన్న, ఐటిడిఏ ఉపాధి పథకం సాంకేతిక సహాయకులు షేక్ లాల అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సిసి కెమెరాలు అందిస్తున్న టిడిపి నాయకులు

సీసీ కెమెరాలు బహూకరణ

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల పోలీస్ స్టేషన్‌కు రాచర్ల మండల టిడిపి నాయకులు మంగళవారం 10 సీసీ కెమెరాలను బహూకరించారు. శాంతి భద్రతల పరిరక్షణార్థం సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ దామోదర్ పిలుపు మేరకు రాచర్ల మండల టిడిపి అధ్యక్షులు కటికే యోగానంద్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు అందరూ కలిసి ఎస్ఐ కోటేశ్వరరావుకు సీసీ కెమెరాలు అందించారు. ఈ కెమెరాలను రాచర్ల పట్టణ పరిసర ప్రాంతాల ముఖ్య కూడళ్లలో అమర్చి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూస్తామని ఎస్ఐ తెలిపారు. సీసీ కెమెరాలు అందించిన టిడిపి నాయకులకు ఎస్ఐ కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి

యడవల్లిలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని యడవల్లి, గంటవానిపల్లి గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి డి జవహర్‌లాల్ నాయక్ గ్రామంలో సాగు చేసిన మిరప, ఆముదం పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. అలాగే రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న అన్నదాత సుఖీభవ, మట్టి నమూనా సేకరణ, మైక్రో న్యూట్రింట్స్ పథకం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, ఏఈవో చైతన్య కుమార్, సిబ్బంది సంధ్యాబాయి, రైతులు పాల్గొన్నారు.

పోలీసు వందనం స్వీకరిస్తున్న డిఎస్‌పి లక్ష్మినారాయణ

పోలీసు స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి - కొనకనమిట్ల

స్థానిక పోలీసు స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా దర్శి డిఎస్‌పి లక్ష్మీనారాయణ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు, సిడి ఫైల్స్, లాకప్ గదులను నిశితంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల ఫైల్‌ను పరిశీలించి కేసులు వివరాలు తెలుసుకున్నారు. మహిళల ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉమెన్ హెల్ప్ డేస్క్ పరిశీలించారు. అనంతరం సిబ్బందికి మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆయన వెంట పొదిలి సీఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ ముల్లా మొహమ్మద్ ఉన్నారు. బాధ్యతలు చేపట్టిన కొద్దికాలంలోనే పోలీస్ స్టేషన్‌ను సుందరంగా తీర్చిదిద్ది ఎస్ఐ టి రాజ్ కుమార్‌ను అభినందించారు.

రుణాలు అందజేస్తున్న యుబిఐ మేనేజర్ శ్రీనివాసరావు

స్వయం సహాయక సంఘాలకు రూ.2 కోట్ల రుణాలు

ప్రజాశక్తి - కొనకనమిట్ల

స్వయం సహాయక పొదుపు సంఘాల సభ్యులకు రూ.2కోట్లకు పైగా ఋణాలు మంజూరు చేసినట్లు యుబిఐ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. యుబిఐ క్లస్టర్ పరిధిలో మెగా ఋణమేళ మేనేజర్ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు లింకేజి ఋణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాల న్నారు. తీసుకున్న రుణాలు వృధా చేయకుండా వ్యాపారాలు చేసుకొని క్రమం తప్పకుండా సకాలంలో చెల్లిస్తే మరికొంద రికి ఋణాలు మంజూరు చేసే అవకాశం ఉంటుందన్నారు. ఋణాలు తీసుకున్న సభ్యులు సక్రమంగా చెల్లిచే వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. సక్రమంగా చెల్లించే గ్రూపు సభ్యులో ఒకరిని ఎంపిక చేసి లక్షపతి దీదీ కింద రూ.లక్ష చొప్పున వ్యక్తిగత రుణం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బి సుధాకరరావు, అసిస్టెంట్ మేనేజర్ విద్య, మునగపాడు బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు ఎంబాడి ఈశ్వరమ్మ, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు సాయి, లక్ష్మిరెడ్డి, పి బాబు, వెంకట రెడ్డి, ప్రసాద్, పి రంగయ్య పాల్గొన్నారు.

పూజా సామగ్రి విక్రయాల వేలంపాట

ప్రజాశక్తి - కొనకనమిట్ల

మండలంలోని గార్లదిన్నె పంచాయతీ వెలుగొండ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్మకాల కోసం బుధవారం దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ పర్యవేక్షణలో ఉన్నతాధికారులు ఆదేశాలకు లోబడి వేలం పాటలు జరుగుతాయని వెలుగొండ ఇఒ ఈధుల చెన్నకేశవరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ నెల 13 నుండి 26వరకు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ధరావత్తు కింద రూ.10వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. హెచ్చు పాట మొత్తం ఒక సంవత్సరంనకు పూర్తిగా చెల్లించాలని, దేవస్థానంకు సంబంధించి ఎటువంటి లావా దేవీలు ఉన్నవారు కానీ, పాత బకాయిలు ఉన్నవారు గానీ పాటలో పాల్గొన రాదని సూచించారు.

జిల్లా అభివృద్ధిపై సిఎం స్పష్టత ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి

ప్రజాశక్తి - కనిగిరి

ముఖ్య మంత్రి జిల్లా పర్యటనలో జిల్లా అభివృద్ధిపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో మంగళవారం జరిగిన సిపిఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రకటించిన ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం లేదని అన్నారు. రాష్ట్ర రెండు బడ్జెట్లలో జిల్లా అభివృద్ధి, పథకాల ప్రస్తావన లేదన్నారు. జిల్లాకు జరిగిన అన్యాయాన్ని జిల్లా మంత్రులు, శాసన సభ్యు లు సీఎంతో ప్రస్తావించాలని కోరారు. నిమ్జ్, నడికుడి, శ్రీకాళహస్తి రైల్వే లైన్, ఒంగోలు ఎయిర్పోర్ట్, వెలిగొండ ప్రాజెక్టు, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ అభివృద్ధిపై స్పష్టత

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి

లేకపోవడం బాధాకరమని అన్నారు. జిల్లాలోని ఏడు మున్సిపాలిటీల్లో మంచినీటి పథకాలు మంజూరైనప్పటికీ స్వల్పంగా నిధుల కేటాయించడటం దారుణం అన్నారు. ఆక్వా కల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఊసే లేదని, ట్రిబుల్ ఐటీ కళాశాల ఎక్కడ నిర్మిస్తారనేది తేలలేదని అన్నారు. మార్కాపురం మెడికల్ కాలేజీ నిలిపివేయడం, ఈఎస్ఐ హాస్పిటల్ ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. పాలేటిపల్లి రిజర్వాయర్‌కు రూ.7కోట్లు అవసరం రూ.10 లక్షలు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రాజెక్టులపై చిన్న చూపు చూడటాన్ని తప్పుబడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనకు రానున్న దృష్ట్యా జిల్లా అభివృద్ధిపై ప్రజలకు స్పష్టతను ఇచ్చేలా జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పిసికేశవరావు, రాయల మాలకొండయ్య, పి మహేష్ పాల్గొన్నారు.

గుంతచెన్నంపల్లెలో తహశీల్దార్ విచారణ

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

మండలంలోని గుంతచెన్నంపల్లి గ్రామంలో సాగుచేసిన జామాయిల్ కర్ర కొట్టుకునే విషయంపై తహశీల్దారు డి మంజునాథరెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. గ్రామంలోని 234/1, 234/2 సర్వే నెంబర్లలోని భూమిలో జామాయిల్ కర్ర సాగు చేసుకున్నారు. ఈ కర్ర కొట్టుకునే విషయంలో ఇరువురి మధ్య వివాదం ఏర్పడింది. తమకు సంబంధించిన భూమిలో గ్రామానికి చెందిన కొద్ది మంది దౌర్జన్యంగా జమాయిల్ చెట్లు సాగు చేశారని, ఆ జామాయిల్ కర్రను ప్రస్తుతం కొట్టి తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారని గ్రామానికి చెందిన చిట్టిబాబు అనే వ్యక్తి ఆర్డిఓకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై తహశీల్దారు మంజునాథరెడ్డి విచారణ చేశారు. జామాయిల్ తోటను పరిశీలించారు. ఇరు వర్గాల వద్ద ఉన్న ఆధారాలు పరిశీలించారు. పొలం సబ్ డివిజన్ చేయని కారణంగా సమస్య ఏర్పడిందని, ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఓ ఖాజారఫీ పాల్గొన్నారు.

జామాయిల్ తోట పరిశీలిస్తున్న తహశీల్దార్ మంజునాథరెడ్డి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి - తాళ్లూరు

నారీ లోకం శక్తి మహోన్నతమైనదని టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మహిళ దినోత్సవం సందర్భంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆమె పరిశీలించారు. వంటకాల రుచి చూశారు. చిరుధాన్యాలు ఎంతో మేలని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తన వంటి మహిళా డాక్టర్లు సమాజంలో గౌరవప్రదంగా ఉన్నారని అన్నారు. డాక్టర్లను చూస్తే మహిళలే ఎక్కువ మంది వైద్య వృత్తి వైపు వస్తున్నారని అన్నారు. సాఫ్ట్వేర్ రంగం, ఇతర సాంకేతిక రంగాల్లో మహిళలు పురుషులతో పోటీపడి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారని అన్నారు. క్రీడల్లో పీవీ సింధు వంటి అనేక మంది ప్రపంచంలో గుర్తింపు పొందారని అన్నారు. తమ ప్రభుత్వం కూడా మహిళల ఆర్థిక అభివృద్ధికి, మహిళల నైపుణ్య అభివృద్ధికి ఎంతో సహకరిస్తుందని అన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇస్తూ ఆర్థిక శక్తిగా ఎదిగే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మహిళలు అన్ని విధాల అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కడియాల లలిత సాగర్, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సిహెచ్ భారతి, అంగనవాడి సూపర్వైజర్ జ్యోతి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, ఎంపిడిఒ హనుమంతరావు, తహశీల్దారు ఇమ్మానియేల్ రాజు, టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మరెడ్డి ఓబులురెడ్డి పాల్గొన్నారు.

వంటల రుచి చూస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి

ప్రజాశక్తి - దర్శి

తడి, పొడి చెత్తపై అవగాహన కలిగి ఉండాలని ఈఒఆర్ డి సుధాకర్ అన్నారు. మండలంలోని పోతవరంలో తడి, పొడి చెత్తపై పంచాయతీ కార్మికులు, గ్రామస్తులకు మంగళవారం అవగాహన కల్పించారు. సేకరించిన చెత్తను వేరు చేసి పొడిచెత్తను రీ సైక్లింగుకు పంపి తడి చెత్తతో వర్మి కంపోస్టు ఎరువు తయారీ వలన పంచాయితీలకు ఆదాయం సమకూర్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, డిఆర్‌పిలు ఐ రాఘవరావు, పి చక్రధరరావు, జి సురేష్ బాబు, కె చంద్రమోహన్ పాల్గొన్నారు.

చెత్త కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇఒఆర్‌డి డి సుధాకర్

నివాళి అర్పిస్తున్న డాక్టర్ లక్ష్మి, లలిత్‌సాగర్

టిడిపి నాయకుడికి నివాళి

ప్రజాశక్తి - దర్శి

మండలంలోని తూర్పు వీరాయపాలెంలో పొలంలో ట్రాక్టర్‌తో వడ్లు తోలుతున్న సమయంలో ఆ ట్రాక్టర్ దిగబడి పోవడంతో వేరే ట్రాక్టర్‌తో లాగుతుండగా ప్రమాద వశాస్తూ ట్రాక్టర్ తిరగపడి టిడిపి యువ నాయకుడు మెరికపూడి రామాంజనేయులు (26) ట్రాక్టర్ తిరగపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గ్రామానికి వెళ్లి రామాంజనేయులు మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న కదిరి, బోయళ్ళ

గురవయ్యకు నివాళి

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

మండలంలోని కిష్టంనాయునిపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు తులబందుల చిన గురవయ్య దశ దిన కర్మ మంగళవారం కృష్ణం నాయునిపల్లిలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురవయ్య సేవలను గుర్తు చేసుకున్నారు. పార్టీ కోసం పనిచే శారని అన్నారు. నాయకులు, కార్యకర్తలను కలుపుకు పోవడంలో ఆయన కృషి ఆదర్శమని అన్నారు. ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరని అన్నారు. కుటుంబ సభ్యులకు సానుబూతి తెలిపారు. కార్యక్రమంలో కదిరి బాబు రావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థ సారథి, డాక్టర్స్ ఫార్మసీ ఎండి తులబందుల చలమయ్య నాయుడు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బోయళ్ళ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ పాలిశెట్టి భాగ్యమ్మ సత్యం, మాజీ ఎంపీటీసీ గోదాసు జయరాము లు, టిడిపి నాయకులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, తులబందుల శ్రీను, ఉపసర్పంచ్ తీకెనం బాబూరావు, కదిరి రమణయ్య, పీరయ్య నాయుడు, పట్నం తిరుపతయ్య, కుక్క తిరుపతయ్య, బిటి రెడ్డి తదితరులు చిన గురవయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. గురవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చుండూరి రంగారావుకు రైతుబంధు అవార్డు

అభినందించిన రైతు, ప్రజాసంఘాల నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నెల్లూరు దువ్వూరి రామిరెడ్డి విజ్ఞాన సమితి ప్రకటించిన రైతు బంధు అవార్డును ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అందుకున్నారు. పొణకా కనకమ్మ, దువ్వూరి రామిరెడ్డి జయంతులను పురస్కరించుకొని హైదరాబాద్ రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి భవన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వడ్డే శోభనాదీశ్వరరావు రైతు బంధు అవార్డును చుండూరి రంగారావుకు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, ప్రముఖ జానపద గాయకులు గోరటి వెంకన్న చుండూరి రంగారావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. రైతు బంధు అవార్డు అందుకున్న చుండూరి రంగారావును జిల్లాకు చెందిన పలు రైతు సంఘాలు, ప్రజా సంఘాల నేతలు అభినందించారు.

చుండూరు రంగారావుకు రైతుబంధు అవార్డు అందజేస్తున్న దృశ్యం

సిఎం పర్యటనను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 8వ తేదీన మార్కాపురం వస్తున్నారని, ఆయన పర్యటన విజయవంతం అయ్యేలా టిడిపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాత్రి స్థానిక జవహార్‌నగర్‌లో టిడిపి ముఖ్య నాయకులతో కందుల నారాయణరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుపుతున్న తరుణంలో మహిళలను భారీ సంఖ్యలో సిఎం చంద్రబాబు సభకు వచ్చేలా కృషి చేయాలన్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సాయి బాలాజీ స్కూల్ వద్ద గల హెలీప్యాడ్‌ను, ఎస్‌వికెపి కళాశాల మైదానాన్ని ఎమ్మెల్యే కందుల పరిశీలించారు.

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందుల

ప్లాస్టిక్ రహిత నగరమే లక్ష్యం

- కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు
- ఒంగోలులో 5 టీములతో విస్తృతంగా తనిఖీలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్లాస్టిక్ రహిత నగరంగా ఒంగోలును మార్చేందుకు వ్యాపారులు, ప్రజలు సహకరించాలని ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు మంగళవారం కమిషనర్ ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ అధికారులు నగరంలో ఐదు టీమ్‌లుగా ఏర్పడి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఫుడ్‌వరల్డ్ దుకాణాలు, హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్స్ సెంటర్లలో తనిఖీ చేశారు. 150 కిలోల ప్లాస్టిక్‌ను సీజ్ చేశారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్న వ్యాపారులకు రూ.33,200 ఫైన్ విధించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ డి.కొండయ్య, శానిటరీ సూపర్‌వైజర్ ఎన్.పిచ్చయ్య, శానిటరీ ఇన్ స్పెక్టర్లు బాజ్జీ, ఎం.శ్రీనివాసరావు, ఎ.ఆంజనేయులు, డి.వెంకట సుబ్బయ్య, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలోని ఓ హోటల్‌లో తనిఖీ చేస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

వాహన మిత్ర ద్వారా రూ.15 వేలివ్వాలి

ఆటో, జీపు మోటార్ వర్కర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఆటో, జీపు కార్మికులకు వాహన మిత్ర పథకం ద్వారా రూ.15 వేలు ఏడాదికి ఇవ్వాలని ఆటో, జీపు మోటార్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎఐటియుసి నాయకులు అందె నాసరయ్య, షేక్ ఖాశింల ఆధ్వర్యంలో ఆటో, జీపు కార్మికులు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎఒ రవీంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు.

పెద్దాయన ఆశయాలతో ముందుకు..

(మొదటిపేజీ తరువాయి)

మాజీ మంత్రి, కీర్తిశేషులు దామచర్ల ఆంజనేయులు కుమారుడు దామచర్ల పూర్ణచంద్రరావు. పూర్ణచంద్రరావు కుమారుడు దామచర్ల సత్య తెలుగుదేశం పార్టీలో యువ నేతగా చెరగని ముద్ర వేసుకున్నారు. టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపాలెం నుంచి పెద్దాయన దామచర్ల ఆంజనేయులు (తాత) ఆశయాలను ముందుకు తీసుకుపోతూ తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకూ సత్య అండగా ఉంటున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి రాష్ట్రస్థాయిలో నారా చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన కమిటీలో దామచర్ల సత్య ఒకరు. యువ నాయకులు నారా లోకేష్ యువగళం పేరుతో నిర్వహించిన పాదయాత్రలో జిల్లాతో పాటు రాష్ట్రంలో అన్నిచోట్లా పాలుపంచుకునే విధంగా పనిచేశారు. తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జిగా దామచర్ల సత్యని నియమించిన నేపథ్యంలో అక్కడ సీట్ల వద్ద నుంచి గెలుపు వరకు దామచర్ల సత్య చేసిన కృషికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నుంచి అభినందనలు అందుకున్నారు. ఉత్తరాంధ్రలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూనే కొండపి నియోజకవర్గంలో ప్రస్తుత రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి గెలుపు కోసం నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొండపి నియోజకవర్గాన్ని మంత్రి స్వామి ద్వారా అభివద్ధి చేయాలన్న లక్ష్యంతో నియోజకవర్గంలో ఎప్పుడూ లేనివిధంగా తెలుగుదేశం పార్టీని మూడు సార్లు విజయం వైపు నడిపించడంలో సత్య విశేష కృషి చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దామచర్ల సత్య రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్‌గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే సత్య అమరావతిలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షలు నిర్వహించారు. అభివృద్ధికి నిధుల కోసం దేశ రాజధాని ఢిల్లీ కూడా వెళ్లారు. కొండపి నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్నీ అభివద్ధి చేయాలన్న లక్ష్యంతో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామితో పాటు దామచర్ల సత్యనారాయణ కూడా విశేష కృషి చేస్తున్నారు.

రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న దామచర్ల సత్య (ఫైల్)

రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మంత్రులు (ఫైల్)

మహిళల కోలాట ప్రదర్శన

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో గల శ్రీ ఆములక లక్ష్మీనారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం నాటికి వేడుకలు మూడో రోజుకు చేరుకున్నాయి. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆములక లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహెూత్సవాన్ని శాశ్వత కైంకర్య దాతలు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆయన సతీమణి వసంతలక్ష్మి దంపతులు, డాక్టర్ దుగ్గెంపుడి వెంకట కష్ణారెడ్డి, గోళ్ల వాసుదేవరావు ఆయన సతీమణి వరలక్ష్మి దంపతులు, బట్టగిరి స్వామిరెడ్డి ఆయన సతీమణి నారాయణమ్మ దంపతులు, వీరశివనారాయణరెడ్డి ఆయన సతీమణి శ్రీలత దంపతులు, అన్నపురెడ్డి కష్ణారెడ్డి ఆయన సతీమణి శివపార్వతి దంపతులు పాల్గొని నిర్వహించారు. రాత్రి ఏడు గంటల సమయంలో గరుడోత్సవ ఊరేగింపు పురవీధుల్లో నేత్రపర్వంగా సాగింది. ఈ ఉత్సవంలో ముందు భాగాన ప్రదర్శించిన మహిళా కోలాటం ఆకట్టుకుంది.

కావలెను
ప్రజాశక్తి దినపత్రిక
ఆఫీస్ సెక్రటరీ
విద్యార్హత : ఇంటర్, డిగ్రీ
MS.Office, Computer పరిజ్ఞానం ఉండాలి.
బయోడేటా క్రింద తెలిపిన email కు పంపగలరు
నైట్ వాచ్‌మెన్
ప్రజాశక్తి కార్యాలయం
NH-16, మోటూరు హనుమంతరావు భవన్ , ఏడుగుండ్లపాడు, ఒంగోలు
email : prajasaktigmongole@gmail.com
ఇంటర్వ్యూ తేది : 07-03-2025 ఉదయం 11 గం.లకు
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ : 94900 99 239

జన్మదిన
శుభాకాంక్షలతో....
చెరగని చిరునవ్వే ఆభరణం...
తరగని ఆత్మ విశ్వాసం ఆయుధం..
ప్రగతి సాధన ఆయన నైజం... ప్రజా సంక్షేమం ఆయన లక్ష్యం...
మాకు అత్యంత ఆప్తులు... ఆత్మీయులు సన్నిహితులు..
మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
దామచర్ల సత్యనారాయణ
అభిమానులు
సత్య యువసేన - మల్లవరప్పాడు
టంగుటూరు మండలం

జన్మదిన శుభాకాంక్షలు
ప్రకాశం జిల్లా అభివృద్ధిలో తమదైన చెరగని ముద్ర వేసుకున్న
దామచర్ల కుటుంబ రాజకీయ వారసులుగా కొండేపి నియోజకవర్గానికి
అభివృద్ధి స్ఫూర్తి ప్రదాతగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని
కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ గా నియమితులైన
మా యువకిశోరం శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారికి
ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
అభినందనలతో...
Happy Birthday
వాయల విజయరత్నం
సెక్రటరి & కరస్పాండెంట్
శ్రీనిధి ఫిషరీస్ (మత్స్య) పాలిటెక్నిక్ కళాశాల
శ్రీనిధి ఒకేషనల్ కళాశాల
సూరారెడ్డిపాలెం, ఒంగోలు

జన్మదిన శుభాకాంక్షలు
అభివృద్ధిలో ఆదర్శనీయులు..
ప్రగతి సాధనలో అగ్రగణ్యులు..
ప్రజాసేవలో నిస్వార్థపరులు..
రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారికి
జన్మదిన శుభాకాంక్షలు.
కొండపి మండల
తెలుగుదేశంపార్టీ
దామచర్ల అభిమానులు,
కొండపి - ప్రకాశం జిల్లా